



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States






సంపుటి : 23 | సంచిక : 114 | ది.9-7-2024 | విజయవాడ | మంగళవారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


# కూటమిలో 'నామినేటెడ్' పంపకాలు

● పదవులు కోరుతున్న జనసేన, బిజెపి



**విజయవాడ, జూలై 8 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టుల పంపకాలపై టిడిపి కూటమిలో చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వివరాలను సోమవారం ఉదయంలోపు అందించాలని సాధారణ పరిపాలనశాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. వీటితోపాటు సొసైటీ, ప్రత్యేక బాడీల్లో ఉన్న పోస్టుల వివరాలు కూడా అందించాలని తెలిపింది. దీంతో కూటమిలోని పార్టీలు ఏ పార్టీకి ఎన్ని పోస్టులు ఇవ్వాలి, ఏ పోస్టులు ఎవరికి ఇవ్వాలి అనే అంశంపై కసరత్తు జరుగుతోంది. వివిధ శాఖల్లో సుమారు 95 కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. వీటిల్లో 25 ఛైర్మన్ పోస్టులు జనసేన కోరినట్లు తెలిసింది. అయితే జనసేనకు, బిజెపికి ఎన్ని కేటాయిస్తారనేది తెలియాల్సి ఉంది. 2014-19 టిడిపి అధికారంలో ఉన్న సమయంలో బిజెపికి, జనసేనకు ఎలాంటి కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇవ్వలేదు. జనసేన కూడా ప్రత్యక్షంగా ఎన్నికల్లో పోటీ చేయకపోవడంతో ఈ ప్రస్తావన కూడా రాలేదు. ఇప్పుడు కూటమిలో ఎవరికి ఏం కేటాయిస్తారనేది వేచిచూడాల్సి ఉంది. టిడిపిలో నామినేటెడ్ పోస్టులు కోరుతున్న వారిలో ఆశావహులు భారీగానే ఉన్నారు. మూడేళ్ల వరకు ఎమ్మెల్సీ పోస్టులు కూడా ఖాళీ అయ్యే అవకాశం లేదు. కేవలం ఐదు ఖాళీలు మాత్రమే వచ్చే ఏడాది రానున్నాయి. మాజీ మంత్రులు, సీనియర్ నాయకులు కూడా నామినేటెడ్ పోస్టులను దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే టిడిపి కార్యాలయంలో ఆశావహుల నుంచి దరఖాస్తుల స్వీకరణ జరుగుతోంది. ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పార్టీకి ఎవరు ఎలా పనిచేశారన్న అంశం ప్రాతిపదికగా అంతర్గతంగా ర్యాంకులు ఇవ్వాలని యోచిస్తోంది. ఇందుకు అనుగుణంగా పదవుల్లో అవకాశం ఇవ్వాలని చూస్తోంది. ఆశావహుల నుంచి వచ్చిన దరఖాస్తులను తొలుత టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్క్రూటినీ చేస్తారని టిడిపి నాయకులు చెబుతున్నారు. అనంతరం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు తుది నిర్ణయం తీసుకుంటారని అంటున్నారు.

# వైఎస్ పేరుతో వ్యాపారం చేసేవారు వారసులా?: రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్య

● కడప పార్లమెంట్‌కు ఉపఎన్నికలు జరుగుతాయనే ప్రచారం జరుగుతోందన్న తెలంగాణ సీఎం ● కడపకు వచ్చి షర్మిల కోసం, కాంగ్రెస్ కోసం పని చేస్తానని హామీ ● వైఎస్ ఆశయాలు మోసినవారే అసలైన వారసులని వ్యాఖ్య ● సర్పంచ్ కూడా గెలవని ఏపీలో... షర్మిల బాధ్యతలు చేపట్టారని ప్రశంస



**విజయవాడ, జూలై 8 (వార్తాప్రభ) :** కడప పార్లమెంట్‌కు ఉప ఎన్నికలు జరగవచ్చుననే ప్రచారం జరుగుతోందని... అదే జరిగితే తాను కడపకు వచ్చి ఊరూరు... గల్లీ గల్లీ తిరిగి కాంగ్రెస్ కోసం, షర్మిల కోసం పని చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళగిరి సీకే కన్వెన్షన్ సెంటర్‌లో వైఎస్సార్ జయంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈరోజు చాలామంది వైఎస్ పేరు మీద అన్ని రకాల లబ్ధిని పొందారని విమర్శించారు. కానీ ఆయన ఆశయాలు మోసినప్పుడే వారసత్వం అవుతుందన్నారు. వైఎస్ ఆశయాలను మోసినవారినే వారసులుగా గుర్తించాలని... అది షర్మిల మాత్రమే అన్నారు. రాహుల్ గాంధీ ప్రధానిని చేయాలనేది వైఎస్ కల అని, ఆ ఆశయం కోసం పని చేసేవారికి అండగా ఉండాలన్నారు కానీ వైఎస్ పేరు మీద వ్యాపారం చేసేవారు వారసులు అవుతారా? అని వైసీపీ అధినేత జగన్‌ను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వైఎస్ పేరు మీద వ్యాపారం చేసేవారు వారసులా? లేక ఆయన ఆశయం కోసం పని చేసేవారా? ఆలోచించాలని సూచించారు.

**సర్పంచ్ కూడా గెలవదనే చోట షర్మిల పగ్గాలు చేపట్టారు..** ఏపీలో కాంగ్రెస్ పార్టీ కనీసం సర్పంచ్‌ను కూడా గెలుచుకోదని చెబుతారని... అది తెలిసి కూడా షర్మిల బాధ్యత తీసుకున్నారని కితాబిచ్చారు. వైఎస్ ఆశయ సాధన కోస ఆమె ఈ బాధ్యతలను స్వీకరించారన్నారు. అలాంటి షర్మిలకు తాము నూటికి నూరు శాతం తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఏపీ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. ఇక్కడకు తనతో పాటు తన మంత్రివర్గం అంతా వచ్చిందని... మీకు అండగా ఉంటామని చెప్పడానికే వచ్చామన్నారు. ప్రతి అడుగుకు సందర్భం వస్తుందని... ప్రజలు మున్ముందు సరైన తీర్పు ఇస్తారన్నారు.

**ఊరూరు తిరిగే బాధ్యతను తీసుకుంటా..** కడప పార్లమెంట్‌కు ఉప ఎన్నికలు వస్తే ఊరురు తిరిగే బాధ్యతను తానే తీసుకుంటానని రేవంత్ రెడ్డి అన్నారు. కడప పౌరుషాన్ని ఢిల్లీకి చూపించే అవకాశమొస్తే తాను గల్లీ గల్లీ... ఇల్లిల్లూ తిరుగుతానన్నారు. ఎక్కడ పోగొట్టుకున్నామో... అదే కడప నుంచి మనం ముందుకు సాగుదామని ధైర్యం చెప్పారు.

**వైఎస్ స్ఫూర్తితో రాహుల్ గాంధీ పాదయాత్ర..** 20 ఏళ్ల క్రితం వైఎస్ చేసిన పాదయాత్ర స్ఫూర్తితో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేశారని రేవంత్ రెడ్డి అన్నారు. ఆయన పాదయాత్ర వల్లే కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లలో కాంగ్రెస్ గెలిచిందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో 100 సీట్లు గెలుచుకున్నామని తెలిపారు. 1999లో వైఎస్ ప్రతిపక్ష నాయకుడిగా పోషించిన పాత్రను ఈరోజు రాహుల్ గాంధీ లోక్ సభలో పోషిస్తున్నారన్నారు.

# పర్యావరణహితంగా వేడుకలు... ఉత్సవాలు చేసుకొంటే మేలు

● వినాయక చవితికి మట్టి వినాయకులను పూజించేలా ప్రజలకు అవగాహన ● ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**విజయవాడ, జూలై 8 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపట్టిన పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖలపై వరుసగా సమీక్షలు చేస్తూ ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధి, అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు నిర్మాణాత్మక సూచనలు, అందుకు అనుగుణంగా ఆదేశాలు ఇస్తున్నారు. ఈ క్రమంలో స్వచ్ఛంద సంస్థలు, నిపుణులు, వివిధ వర్గాల ప్రజల నుంచి పలు సూచనలు, అభిప్రాయాలూ పవన్ కళ్యాణ్ కార్యాలయానికి అందుతున్నాయి. తమ అనుభవాలను తెలియచేస్తూ నివేదికలు పంపిస్తున్నారు. ఆదివారం మంగళగిరిలో పవన్ కళ్యాణ్ నివాసంలో ప్రకృతి వ్యవసాయ నిపుణుడు, పర్యావరణ ప్రేమికుడు విజయ రామ్ కలిశారు. పర్యావరణానికి హాని చేయని విధంగా వస్తువుల వినియోగాన్ని పెంచేందుకు, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు అవసరమైన సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన గోవింద భోగ్, రత్న చోడి, మాప్పిళ్లై సాంబ తదితర బియ్యం రకాలను చూపించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పర్యావరణహితమైన వస్తువుల వాడకాన్ని మన వేడుకలు, ఉత్సవాల్లో వాడితే మేలు కలుగుతుంది. వినాయక చవితి రాబోతుంది. ఈ వేడుకల్లో మట్టి గణపతి ప్రతిమలను పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం కలుగుతుంది. జల కాలుష్యాన్ని అరికట్టవచ్చు. మట్టి గణపతికి పూజలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో మట్టితో చేసిన వినాయక విగ్రహాలు పూజించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని నిర్ణయించాము. అదే విధంగా దేవాలయాల్లో ప్రసాదాలను బటర్ పేపర్ తో చేసిన కవర్లలో అందిస్తున్నారన్నారు. బటర్ పేపర్ వినియోగాన్ని తగ్గించాలని పలువురు నిపుణులు సూచించారు. అలాంటి కవర్ల స్థానంలో చిన్నపాటి తాటాకు బుట్టలు, ఆకులతో చేసిన దొన్నెలు వాడితే అవి వ్యర్థాల నిర్వహణ కూడా సులభమన్నారు. వీటి వినియోగాన్ని పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న ఆలయాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించబోతున్నాము" అన్నారు.

# చంద్రబాబు దూరదృష్టి కి నిదర్శనం పట్టిసీమ - మంత్రి నిమ్మల రామానాయుడు

● పట్టిసీమ ద్వారానే కృష్ణా డెల్టాకు త్రాగు, సాగునీరు ● జగన్ పట్టిసీమను వట్టి సీమ అన్నందుకు ప్రజలకు క్షమాపణ చెప్పాలి ● ఇబ్రహీంపట్నం ఫెర్రీ ఘాట్ వద్ద గోదావరి జలాలు కృష్ణా నదిలో కలిసే పవిత్ర సంగమానికి జల హారతి ఇచ్చిన మంత్రి, ఎంపీ కేశినేని చిన్నీ, మాజీ మంత్రి దేవినేని



**ఇబ్రహీంపట్నం,జూలై 8 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దీక్ష దక్షత, దూర దృష్టికి నిదర్శనం పట్టిసీమ అని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. నేడు పట్టిసీమ ద్వారా అందే గోదావరి జలాలే కృష్ణా డెల్టాకు త్రాగు సాగునీరుగా అందుతున్నాయన్నారు. సోమవారం ఇబ్రహీంపట్నం ఫెర్రీ ఘాట్ వద్ద గోదావరి జలాలు కృష్ణాలో కలిసే పవిత్ర సంగమానికి ఎంపీ కేశినేని నాని, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు లతో కలిసి మంత్రి రామానాయుడు పూజ నిర్వహించి జలహారతిని ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆనాడు తెలుగుజాతి బిడ్డ కే ఎల్ రావు రాష్ట్రాన్ని కరువు కాటకాలు, దుర్భిక్షం నుంచి కాపాడుకోవాలంటే నదుల అనుసంధానం ద్వారానే సాధ్యమని తెలిపారని, ఆ కలలు పట్టిసీమ ద్వారా గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం ద్వారా నిజం చేసింది చంద్రబాబేనన్నారు. గత ఐదు రోజుల కిందట 17 పంపులు ద్వారా పట్టిసీమకు విడుదల చేసిన గోదావరి జలాలు పోలవరం కుడి కాలువ ద్వారా కృష్ణ డెల్టాకు ఇప్పటివరకు 6,100 క్యూసెక్కుల నీరు చేరిందని మంత్రి రామానాయుడు తెలిపారు. మరో 8 పంపులను దశలవారీగా విడుదల చేస్తామని మొత్తంగా 24 పంపుల ద్వారా 8వేల క్యూసెక్కుల నీరు చేరుతుందన్నారు. ఈ నీరు కృష్ణ డెల్టా లోని 30 లక్షల మంది ప్రజలకు త్రాగు, 10 లక్షలకు పైగా ఆయకట్టుకు సాగుకు ఆధారమన్నారు. కృష్ణా డెల్టాకు గోదావరి జలాలు అందడం వలన శ్రీశైలం ప్రాజెక్టు నుంచి వచ్చే నీరు రాయలసీమకు పంపే అవకాశం కలుగుతుందని మంత్రి రామానాయుడు తెలిపారు. ఇటువంటి పట్టిసీమను అసెంబ్లీలో ఒట్టి సీమ అన్న జగన్ ప్రజలకు, తెలుగుజాతికి క్షమాపణ చెప్పాలని, ప్రజాస్వామ్యంలో రాజకీయాల్లో ఉండే అర్హత లేదన్నారు. పురుషోత్తపట్నం ద్వారా ఏలేరు రిజర్వాయర్ కు అందే గోదావరి జలాలు విశాఖ స్టీల్ ప్లాంట్ తో పాటు విశాఖ ప్రజలకు తాగునీరుగా అందుతుందన్నారు. ప్రతి ఏటా వృధా అవుతున్న గోదావరి జలాలను సద్వినియోగం చేసుకునే పోలవరం ప్రాజెక్టు నాలుగైదు సంవత్సరాలు ఆలస్యం అవుతుందనే దూర దృష్టితోనే చంద్రబాబు పట్టిసీమ, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాలను నిర్మాణం చేశారన్నారు. ఆనాడు పట్టిసీమ పథకమునకు 1300 కోట్లు వెచ్చిస్తే కృష్ణా డెల్టా లోని 30 లక్షల ఎకరాలకు అందిన సాగునీటి ద్వారా 50 వేల కోట్లు వరకు రైతులకు ఆదాయం సమకూరిందని మంత్రి రామానాయుడు తెలిపారు. జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో పట్టిసీమను నిర్లక్ష్యం చేశారని మంత్రి రామానాయుడు తెలిపారు. జగన్ రాజకీయాలు, ఎన్నికల స్వార్థంతో ఎప్పుడు పులిచింతల రిజర్వాయర్ లో 30 నుంచి 35 టీఎంసీలు నిల్వ ఉండే నీరు నేడు అర టీఎంసీ కూడా లేదని మంత్రి రామానాయుడు తెలిపారు. సమావేశంలో ఎంపీ కేశినేని చిన్నీ, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, గుడివాడ ఎమ్మెల్యే వెలిగండ్ల రాము, సంబంధిత శాఖ అధికారులతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఎర్ర చెరువు లో యాధేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు

● మట్టి తవ్వకాలను అడ్డుకున్న ఇరిగేషన్, రెవిన్యూ అధికారులు



**మైలవరం,జూలై 8 (వార్తాప్రభ) :** మండలంలోని పొందుగుల గ్రామ శివారు ఎర్ర చెరువులో సోమవారం యాధేచ్ఛ గా అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి.మట్టి తవ్వకాలపై సమాచారం రావడంతో రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు ఎర్ర చెరువులోకి వెళ్లి అక్రమ మట్టి తవ్వకా లను అడ్డుకున్నారు.అక్రమ మట్టి తోలకాలలో స్థానిక నాయకుల మధ్య ఆధిపత్య పోరు నడవడంతో ఇరువర్గాల వారు చెరువులోనే ఘర్షణ పడ్డారు. ఇరిగేషన్ ఏఈ, గ్రామ రెవిన్యూ అధికారి స్రవంతి చెరువు లో ఉన్న ట్రాక్టర్లు జెసిబి లను పంపించారు. ట్రాక్టర్లను, జెసిబి ని తహశీల్దార్ కార్యాలయానికి తీసుకు రావాలని డ్రైవర్ల కు చెప్పినా వారు వినిపించు కోలేదని ట్రాక్టర్ల తో ఉడాయించారని ఏఈ శ్రావణి తెలిపారు.

# ప్రైవేటు స్కూల్స్ ఇష్టారాజ్యం

## నిబంధనలకు పాతర..!

● మూడేళ్లు నిండని చిన్నారులకూ.... అడ్మిషన్లు
● బుక్స్, యూనిఫామ్స్ పేరుతో అడ్డగోలు వసూళ్లు
● అనుమతులు లేకపోయినా పాఠశాలల్లోనే బుక్ స్టాల్స్ ఏర్పాటు
● రూల్స్ కు విరుద్ధంగా ప్లే స్కూల్స్
● అయినా... పట్టించుకోని విద్యాశాఖ అధికారులు
● అక్షరాలే నేర్వని చిన్నారులకు బుక్స్ అంటగడుతున్న ప్రైవేటు స్కూల్స్ యాజమాన్యం
● వేలకు వేలు ఫీజులు కడుతున్నా... నాణ్యతలేని విద్యే అంటున్న తల్లిదండ్రు లు
● ప్రైవేట్ పాఠశాలలపై నిఘా పెట్టని విద్యాశాఖ ఉన్నతాధికారులు



జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనల కు పాతర వేసి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు.మూడేళ్లు నిండని చిన్నారు లకు అడ్మిషన్లు ఇస్తూ.....రూల్స్ కు విరుద్ధంగా ప్లే స్కూల్ నడుపుతూ వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నా రు.అక్షరాలే నేర్వని చిన్నారులకు బుక్స్ అంటగడుతూ....తల్లిదండ్రుల నుంచి వేల రూపాయలు వసూలు చేస్తున్నారు. పాఠశాలల్లోనే నిబంధనలకు విరుద్ధంగా బుక్స్ స్టాల్స్ ఏర్పాటు చేసి విద్యార్థుల తల్లిదండ్రులపై మోయలేని భారాన్ని మోపుతున్నారు.బయటి మార్కెట్లో బుక్స్ కొనడానికి వీలులేదని, పాఠశాల లో ఏర్పాటు చేసిన బుక్స్ స్టాల్ లోనే కొనాలని తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారు.ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టారాజ్యంగా పాఠశాలల్లో బుక్ స్టాల్స్ ఏర్పాటు చేయడం వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతుంది.ఇంత జరుగుతున్నా.. విద్యాశాఖ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం పట్ల సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.






**మైలవరం,జూలై 8 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,మైలవరం నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, జి.కొండూరు, మైలవరం, రెడ్డిగూడెం విజయవాడ రూరల్ మండలాల్లోని ప్రైవేట్ పాఠశాలల(అన్ ఎయిడెడ్) యాజమాన్యాలు సర్కార్ రూల్స్ కు విరుద్ధంగా వ్యవహరిస్తూ పాఠశాలలను రన్ చేస్తున్నారు.విద్యాహక్కు చట్టాన్ని తుంగలో తొక్కి మూడు సంవత్సరాలు నిండని చిన్నారులకు అడ్మిషన్లు ఇస్తూ వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నా రు.అరకొర పర్మిషన్లతో తరగతులు నిర్వహించడమే కాకుండా అడ్డగోలు ఫీజులు, అదనపు బాదుడుతో విద్యార్థుల పేరెంట్స్ జేబులకు చిల్లులు పెడుతున్నారు. బుక్స్, యూనిఫామ్స్ కూడా తమ వద్దే తీసుకోవాలనే రూల్ పెడుతూ ఇష్టారీతిగా దోపిడీ చేస్తున్నా రు.ఇప్పటికే జిల్లాలోని పలు స్కూళ్లపై ఫిర్యాదులు వెల్లువెత్తగా చర్యలు తీసుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నా రన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమార్జనే ధ్యేయంగా అర్హత లేని టీచర్లతో పాఠాలు చెప్పిస్తూ క్వాలిటీ ఎడ్యుకేషన్ పేరుతో దందా చేస్తున్నారు. జి.కొండూరు, మైలవరం,రెడ్డిగూడెం, ఇబ్రహీంపట్నం మండలాల్లోని కొన్ని ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు కొంతమంది టీచర్లకు కేవలం రూ.4000, రూ.5000, రూ.6000 ఇచ్చి పిల్లలకు వచ్చిరాని చదువులు చెప్పిస్తున్నారు. మరోవైపు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు లు కాకుండా పెద్ద మొత్తంలో ఫీజులు నిర్ణయించి విద్యార్థుల తల్లిదండ్రులపై భారం మోపుతున్నారు.దీనిపై విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు అందినా పట్టించుకోవడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో ప్రీ స్కూల్స్ కు డిమాండ్ పెరిగిపోగా, ప్లే వే స్కూళ్ల పేరున ప్రైవేటు యాజమన్యాలు దందా మొదలు పెడుతున్నాయి.



### బుక్స్, యూనిఫామ్స్ పేరుతో దోపిడీ

విద్యాసంస్థల్లో టెక్స్ట్, నోట్ బుక్స్, యూనిఫామ్, షూస్, టై, బెల్ట్ ఇలా ఏవీ అమ్మొద్దనే నిబంధనలున్నా స్కూల్ యాజమాన్యాలు పెద్దగా పట్టించుకోవ డం లేదు.నర్సరీ,ఎల్ కె జి, యు కె జి,1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు కేవలం పుస్తకాలకే తల్లిదండ్రుల నుంచి 10 వేల రూపాయలు వరకు వసూలు చేస్తున్నారు.ఇవి కాకుండా తరగతుల వారీగా ఫీజులు రూ.15వేల నుంచి రూ.35 వేల వరకు వసూలు చేస్తున్నారు.మరోవైపు విద్యాహక్కు చట్టం ప్రకారం 25 శాతం పేద విద్యార్థు లకు అడ్మిషన్ కల్పించాలనే నిబంధన ఉన్నా, అమలైన దాఖలాలే కనిపించ డంలేదు.ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి నిబంధన లు పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## వార్తాప్రభ - పంచాంగం

**మంగళవారము 9-7-2024**

1946 క్రోధి

శ్రీ క్రోధి నామ సంవత్సరం

ఉత్తరాయణం

శుక్ల పక్షము

కృష్ణ పక్షము, గ్రీష్మ ఋతువు

**మంగళవారము, జూలై 9, 2024**

రాహుకాలం - 15:38 నుండి 17:16 వరకు
యమగండం - 09:05 నుండి 10:43 వరకు
అమృత ఘడియలు - 06:09 నుండి 07:52 వరకు
దుర్ముహూర్తం - 08:16 నుండి 09:08 వరకు
తిథి - తదియ 06:09 వరకు
నక్షత్రం - ఆశ్లేష 07:52 వరకు

వార్తాప్రభ తెలుగు దినపత్రిక
రోజుకు రూ.300/- మాత్రమే
మినిమం 1X6 నెలకు : రూ.1999/-
జూలై 1 నుంచి శుభారంభం
క్లాసిఫైడ్స్
మరిన్ని వివరాలకు :
9347993188, 9666568661
అమ్మకం
అద్దెకు
కంప్యూటర్
ఫర్నీచర్స్
స్థలం
ఆటోమొబైల్స్
కావలెను
సర్వీసు

## వార్తాప్రభ - రాశిఫలాలు




12 రాశుల వారు ఎలాంటి పరిహారాలు పాటించాలనే ఆసక్తికరమైన విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం...

**మేష రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు దానధర్మాల కోసం ఎక్కువగా ఖర్చు చేస్తారు. ఇతరులకు సహాయం చేయడం ద్వారా మీరు ఈరోజు ఉపశమనం పొందే అవకాశం ఉంది. ఆరోగ్య సంబంధిత సమస్యలు ఈ రాత్రి మీ భార్యను ఇబ్బంది పెట్టొచ్చు.

**వృషభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కుటుంబంతో సరదాగా గడుపుతారు. మరోవైపు మీరు చేసే పనుల్లో చాలా బిజీగా ఉంటారు. అయితే మీ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి. మీరు మధ్యాహ్నం కొన్ని వ్యాపార సంబంధిత వార్తలు వినొచ్చు.

**మిధున రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఉన్నతాధికారుల సాయంతో తమ పనులన్నీ పూర్తి చేస్తారు. మీరు కొన్ని విలువైన వస్తువులను పొందే అవకాశం ఉంది. ఇది మీ కుటుంబం జీవితంలో సంతోషకరమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది.

**కర్కాటక రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సి వస్తే తొందరపడి భావోద్వేగంతో తీసుకోవద్దు. లేకుంటే మీరు తర్వాత పశ్చాత్తాప పడాల్సి వస్తుంది. వ్యాపారం కోసం చేపట్టిన ప్రయాణం చాలా లాభదాయకంగా ఉంటుంది.

**సింహ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు రాజకీయ పరంగా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. మీకు సంబంధించిన ఏదైనా పని చాలా కాలంగా పెండింగ్‌లో ఉంటే, అది ఈరోజు పూర్తవుతుంది. ఇది మీకు చాలా సంతోషంగా కనిపిస్తుంది.

**కన్య రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో విద్యార్థులు మరింత కష్టపడాలి. అప్పుడే మీరు విజయం సాధించే అవకాశం ఉంది. మరోవైపు మీ కుటుంబంలో ఏదైనా సమస్య ఉంటే, అది ఈరోజుతో ముగుస్తుంది. ప్రతికూల పరిస్థితుల్లో మీ కోపాన్ని నియంత్రించుకోవాలి.

**తులా రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో విద్యార్థులు పోటీ రంగంలో మంచి విజయాలు సాధిస్తారు. ఈరోజు ఆదాయానికి సంబంధించిన కొత్త విషయాలు బయటకు వస్తాయి. ఉద్యోగ రంగంలో పని చేసే వారు విజయాన్ని పొందుతారు.

**వృశ్చిక రాశి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు చాలా రంగాల్లో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి మీరు చాలా ఓపికగా ఉండాలి. మీ మాటలను అదుపులో ఉంచుకోండి. ఈరోజు మీ పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేసే అవకాశం లభిస్తుంది.

**ధనస్సు రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు కోర్టులో ఏదైనా కేసు నడుస్తుంటే అది ఈరోజుతో ముగుస్తుంది. మీకు చాలా రంగాల్లో విజయం దక్కుతుంది. ఈరోజు మీరు గృహోపకరణాల కోసం డబ్బు ఖర్చు చేయాల్సి రావొచ్చు.

**మకర రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారిలో వ్యాపారులు ఈరోజు కొన్ని మంచి ప్రయోజనాలు పొందుతారు. ఈ కారణంగా మీ ఆర్థిక స్థితిని బలోపేతం చేయడంలో కూడా విజయం సాధిస్తారు. సాయంత్రం వేళల్లో మతపరమైన ప్రదేశాలకు వెళ్లే అవకాశాలు బలంగా ఉంటాయి.

**కుంభ రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారు ఈరోజు ఏదైనా ఆస్తిని కొనాలని, విక్రయించాలని ఆలోచిస్తుంటే, అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. లేకుంటే మీరు నష్టపోవాల్సి రావచ్చు.

**మీన రాశి వారి ఫలితాలు..** ఈ రాశి వారికి ఈరోజు వైవాహిక జీవితంలో సంతోషంగా ఉంటుంది. ఈరోజు మీరు కొంత దూరం ప్రయాణం చేయొచ్చు. నేడు విద్యార్థులు మానసికంగా, మేధోపరంగా బలంగా తయారవుతారు.

CHAITANYA COLLEGE
Huda : Maitrivanam, Ground Floor, Ameerpet, Hyderabad-38
Ph : 040-23734825
Direct 10th Class in 6 Months (APOSS) (NIOS) INTER in 6 Months (APOSS) (NIOS)
ONE SITTING (for Discontinued)
B.A./B.Com./B.Sc (All), B.B.A./B.C.A./M.A., M.Com./M.Sc.(All), M.B.A./M.C.A. M.S.W./M.A.(Edu)., Polytechnic Diploma, B.Tech (All), M.Tech (All) M.Phil (All Desiplene)
Director & Correspondent
B.V. TRINADH
MA. M.Ed, M.Phil (Edu.), L.L.B., Cell : 93908 22625

సాయి
కాలేజ్ ఆఫ్ నర్సింగ్ సద్గురు
స్కూల్ ఆఫ్ నర్సింగ్
కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపి
& రీహెబిలిటేషన్
B.P.T., M.P.T. (Neuro, Ortho, Cardio & Respiratory)
B.Sc. (నర్సింగ్), M.Sc. (నర్సింగ్), G.N.M
రాజమండ్రి : 533 103. ఫోన్ : 0883-2490222, 2493
www.saiedugroup.com

ప్రొ॥జి.రాంబాబు సెల్ 9912288666 9010033294
శ్రీ లక్ష్మి వెంకటేశ్వర రియల్ ఎస్టేట్
ఇన్సూరెన్స్ ఏజెంట్
LIC
వసంత పంచమి శుభాకాంక్షలు
ఇల్లు, స్థలాలు, పొలాలు
అమ్మదలచిన, కొనదలసిచినవారు
మీ జీవిత భద్రత కోసం లైఫ్ / హెల్త్ ఇన్సూరెన్స్ కొరకు సంప్రదించండి

ఎం.బి. పెయింట్స్
MALLAIAH BROTHERS 60
హెడ్ ఆఫీస్ : 4-8-847, గౌలీగూడ, హైదరాబాద్-500 012.
తెలంగాణ బ్రాంచి ఆఫీస్ : 29-1-25/8, శేషాద్రి వీధి, గవర్నర్‌పేట
విజయవాడ - 520 002. ఆంధ్రప్రదేశ్
మా వద్ద అన్ని రకాల ఆయిల్ బేస్ ఎనామిల్ పెయింట్స్, వాటర్ బేస్ డిస్టెంబర్స్, సిమెంట్ ప్రైమర్, వాల్ పుట్టీ, వార్నిష్, పెయింట్, అల్యూమినియం పెయింట్స్, కెపిఎస్ గ్రే ఎనామిల్ థిన్నర్, బిరువా ఫర్నిచర్‌కు వేయు కలర్స్, హ్యామర్ టోన్ కలర్, పౌడర్ టెక్స్ తో సహా అన్ని రకాల షేడ్స్, మార్కెట్లో లేని కలర్స్ మా వద్ద సరసమైన ధరలకు లభించును.

పోతిన కుమార్ సెల్ : 6300148993 9014094388
విజయ మిల్క్ పార్లర్
కుమార్ మిల్క్
విన్నకోటవారి చౌక్, విజయవాడ-1
మా వద్ద విజయవారి పాలు, పాల పదార్థములు ఆర్డరుపై సప్లయి చేయబడును.
డోర్ డెలివరీ సౌకర్యము కూడా కలదు

SHREE YADAV & CO.,
EXCLUSIVE SHOWROOM : TILES - SANTARYWARE - FAUCETS - KITCHEN SINKS - MIRRIORS
cere Kajaria, MYK LATICRETE ADHESIVES & GROUTS
Dealers & Stockist in : RAMCO, RASSI, COROMANDAL KINGS Cements
ALL Brands Cements & White cement Visaka & Charminar AC Sheets, G.I., C.I., S.W.G., M.S.Pipes & Fittings, AC Sheets, Doors, Windows, Steel Sink, CP Bathroom Fittings Tiles, Sanitary Ware & Hardware Ets., Marbles, Granite & Elevation Tiles (Stone Polishing & Cutting Works)
MARBLES, GRANITES & ELEVATION TILES (STONE POLISHING & CUTTING WORKS)
#10-127, Prem Vijaya Nagar colony, Near Mirzalguda Bus Stop, Malkajgiri, Hyderabad - 500 047

Satish : 8019483304 - Ranga : 9247284050
దివ్యసాయి ఎలక్ట్రికల్స్
DIVYASAI ELECTRICALS
WHOLESALE & RETAIL ELECTRICAL GOODS
Opp. Steel Palce, Samarangam Chowk, Main Road, Vijayawada - 520 001
VIHAN GM legrand FINECAB

## 22 నుంచి అసెంబ్లీ.. మళ్లీ ఓటాన్ అకౌంట్ బడ్జెటే?

**విజయవాడ,జూలై 8 (వార్తాప్రభ) :** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను ఈ నెల 22 నుంచి నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టడంపై ఆర్థిక శాఖ తర్జనభర్జన పడుతోంది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ను మరో 4 నెలలు కొనసాగించేలా ఆర్డినెన్స్ తేవాలని భావిస్తోంది. ఎన్నికలకు ముందు వైసీపీ ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెటు ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

-యాడ్స్ మేనేజర్, వార్తాప్రభ

## పోలవరం ప్రాజెక్టును తీవ్రంగా నష్టపరిచిన జగన్ ప్రభుత్వం - గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం,జూలై 8 (వార్తాప్రభ) :** పోలవరం ప్రాజెక్టు మరియు పట్టిసీమ ఎత్తిపోతల పథకాలను కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ నేతృత్వంలోని బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు గత వైసిపి ప్రభుత్వం లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు ఉండటమే కాక, అవగాహన లేని అప్పటి ముఖ్యమంత్రి, మంత్రుల వల్ల అప్పటికే నిర్మాణమైన పోలవరం పనులకు నష్టం జరిగిందన్నారు. అదేవిధంగా వాళ్ల అశ్రద్ధ వల్ల పట్టిసీమ కు నష్టం జరిగిందన్నారు. పట్టిసీమ ద్వారా ఇప్పుడు వచ్చే నీరు వల్ల కృష్ణ డెల్టాకు సకాలంలో నీరు అందిస్తారని చెబుతూ కృష్ణ డెల్టా రైతాంగాన్ని భయపడవద్దని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా తెలుగు రైతు నాయకులు తూమాటి బసవ శంకర్రావు, కృష్ణాజిల్లా తెలుగు రైతు సోషల్ మీడియా కోఆర్డినేటర్ పామర్తి లక్ష్మణ్, కృష్ణాజిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షులు వేముల శివాజీ, మచిలీపట్నం టౌన్ తెలుగు రైతు అధ్యక్షులు ఆళ్ల మాధవ, మచిలీపట్నం టౌన్ సెక్రటరీ బడే రమణ, మచిలీపట్నం నియోజకవర్గ అధ్యక్షులు చల్లా సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజానగరం పాలసంఘం ను సందర్శించిన జిల్లా చైర్మన్ చలసాని



**పెడన,జూలై 8 (వార్తాప్రభ) :** రాజానగరం పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘం ను కృష్ణా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాల ఉత్పత్తి దారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాల ఉత్పత్తిదారులకు మేలైన యాజమాన్య పద్ధతులు మెరుగైన పశుపోషణ కు సంబంధించి పలు సూచనలు చేశారు. పాల ఉత్పత్తి దారుల సంక్షేమానికి కృష్ణా మిల్క్ యూనియన్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. పాల ఉత్పత్తిదారులకు ప్రతి నాలుగు మాసములకు 10 శాతం చొప్పున ధర వ్యత్యాసం(బోనస్) పంపిణీ చేయడం జరుగుతున్నది అని క్షీర బంధు కళ్యాణమస్తు ప్రతిభ వంటి పథకాలతో పాటు పశువులకు ఉచితంగా పశు వైద్య శిబిరాలు జలగ ముందు అందిస్తున్నామని సబ్సిడీపై 20 శాతం ప్రోటీన్ కలిగిన పశుదాణా మరియు పశువులకు మేలుజాతి కృత్రిమ గర్భోత్పత్తి సేవలు రూ.50 లకే చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ సంఘ అధ్యక్షులు సాగిరాజు వెంకట సత్యనారాయణరాజు సూపర్వైజర్ గోరంట్ల గోపి రాజు వేతన కార్యదర్శి ఆంజనేయులు పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

## ఈ విధమైన ఎన్నికల ఫలితాలు ఊహించలేదు

- రాజశేఖర్ రెడ్డి జయంతి సభలో చెప్పిన ఉప్పాల రాము



**పెడన,జూలై 8 (వార్తాప్రభ) :** ఎన్నికల ఫలితాలు ఊహించని పరిణామం అని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పాల రాము అన్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పెడన పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో తొలిసారిగా ఆయన నాయకులు కార్యకర్త లనుద్దేశించి మాట్లాడారు. తొలుత రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ కనీసం కనీసం ఐదు వేల తో గెలుస్తాను అనుకున్నా అని అన్నారు. అయినప్పటికీ నాయకులు కార్యకర్తలు ఎలాంటి దిగులు చెందవద్దని తాను అన్నివేళలా వెన్నంటి ఉంటానని చెప్పారు. నియోజకవర్గంలో వైసీపీకి చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఉన్నారని వారిచేత మనం పనులు చేయించుకుందామని అన్నారు. వారి వల్ల కూడా కాని పనులు అవసరమైతే కలెక్టర్ వద్దకు వెళ్లి చేయించుకుందామని అన్నారు. ఎన్నికల అనంతరం కొన్ని గ్రామాలలో టిడిపి నాయకులు కక్ష సాధిస్తున్నారు. మూడు పార్టీలు కూటమిగా వచ్చినప్పటికీ 40శాతం ఓట్లు సాధించిన ఘనత వైసిపికే దక్కుతుందని అన్నారు. అనంతరం పట్టణంలోని పలు రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు కూడా పూలమాలలు వేసి నాయకులు నివాళి అర్పించారు. ఇలా ఉండగా కొంతమంది నాయకులు ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. వారు రాకపోవడాన్ని హాజరైన నాయకులు కార్యకర్తలు పలు రకాలుగా విశ్లేషించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గూడూరు మాజీ జెడ్పిటిసి బూరగడ్డ శ్రీకుమార్ ఆర్టీసీ శాతవాహన రీజియన్ మాజీ చైర్మన్ పిన్నింటిమహేష్ మండల వైసీపీ అధ్యక్షుడు కొండవీటి నాగబాబు మున్సిపల్ వైస్ చైర్మన్ మహ్మద్ ఖాజా మండల పరిషత్తు ప్రత్యేక ఆహ్వానితులు రాజులపాటి అచ్యుతరావు మాజీ ఎంపీపీ బొడ్డు శ్యామల దేవి పట్టణ వైసిపి అధ్యక్షుడు బండారు మల్లి మలిశెట్టి రాజబాబు పెనుమల్లి సర్పంచ్ గరికపాటి రామానాయుడు జన్యావుల ఝాన్సీ కృత్తివెన్ను జెడ్పిటిసి మైలా రత్నకుమారి మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ మున్నా జయలక్ష్మి సొసైటీ మాజీ అధ్యక్షుడు మాదాసుబాబురావు జన్ను నాగమల్లేశ్వరావు తాతా బ్రహ్మ విష్ణు ఉమా మహేశ్వరావు కాగిత వెంకన్న వన్నెం రెడ్డి మహంకాళరావు అరేపు రామరాజు యాదవ్ కాకుళ్ళ శ్రీనివాస్ రౌతుల ప్రసాద్ తుమ్మా శ్రీను దావు శ్రీను బుర్రా మహేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వైఎస్సార్ జయంతి

**అమలాపురం,జూలై 8 (వార్తాప్రభ) :** దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వైఎస్.రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా అమలాపురం హైస్కూల్ సెంటర్ లో వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రి పినిపే విశ్వరూప్. అనంతరం నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి వృద్ధులకు చీరలు పంపిణీ చేశారు.



## రాజానగరం పాల సంఘం లో చైర్మన్ చలసాని

- పాల సంఘాల అభివృద్ధికి నూతన సంఘాధ్యక్షులు కృషి చేయాలి
- కొత్త అధ్యక్షులతో సమావేశమైన చైర్మన్ చలసాని



**పెడన,జూలై 8 (వార్తాప్రభ) :** పాల ఉత్పత్తిదారుల సంఘముల అభ్యున తికి నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు కృషిచేయాలని కృష్ణాజిల్లా మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. గుడ్లవల్లేరు పాలసీతలీకరణ కేంద్రం పరిధిలోని పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘాలలో నూతనముగా ఎన్నికైన 12 సంఘాల అధ్యక్షులతో గుడ్లవల్లేరు పాలసీతలీకరణ కేంద్రంలో సోమ వారం సమావేశమయ్యారు. ఈ ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ నూతన సంఘ అధ్యక్షులకు పాల సంఘాల అభివృద్ధికై తీసుకోవలసిన చర్యలు గురించి పలు సూచనలు చేశారు అలాగే పాల ఉత్పత్తి దారుల సంక్షేమానికి కృష్ణా మిల్క్ యూనియన్ అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. పాల ఉత్పత్తిదారులకు ప్రతి నాలుగు మాసములకు పది శాతం చొప్పున ధర వ్యత్యాసం(బోనస్) పంపిణీ చేయడం జరుగుతున్నది అని క్షీర బంధు పథకం కళ్యాణమస్తు ప్రతిభ వంటి పథకాలతో పాటు పశువులకు ఉచితంగా పశు వైద్య శిబిరాలు జలగం ముందు సబ్సిడీపై 20శాతం ప్రోటీన్ కలిగిన పశుదాణా మేలుజాతి కృత్రిమ గర్భోత్పత్తి సేవలు బ్రీడెడ్ సెమన్ రూ.50 లకే చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణా మిల్క్ యూనియన్ పాలక వర్గ సభ్యులు ఆర్జా వెంకట నగేష్ వల్లభనేని భాస్కర కుటుంబ వెంకట సుబ్బారావు గుడ్లవల్లేరు పాలశీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ సంఘముల నూతన అధ్యక్షులు జోగిసుబ్బారావు (మడక) ముక్కు వీర వెంకటేశ్వరరావు (కట్లపల్లి )సమ్మెట శివాజీ (బల్లిపర్రు )జన్ను సీతయ్య (నందిగామ ) ఆతుమూరి రత్నమోహన్రావు (నడుపూరు ) దారం శ్రీనివాసరావు (నాగవరం ) అబ్దుల్ బషీర్ (వేమవరం) కాగిత జయరాం (అర్తమూరు) కూనసాని వెంకట రవి( గాంధీ నగరం ) మోతుకూరి మాతా మోహన్ రావు (జింజేరు) యార్లగడ్డ వెంకట మోహన్( కంచడం )సూపర్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ 75వ జయంతి వేడుకలు



**కాకినాడ,జూలై 8 (వార్తాప్రభ) :** దివంగత నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జన్మదిన వేడుకలను వైయస్సార్ కాంగ్రెసు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కాకినాడ బాలాజీ చెరువు సెంటర్ వద్ద ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురసాల కన్నబాబు, కాకినాడ సిటీ వైసిపి అధ్యక్షురాలు సుంకర శివప్రసాన్నసాగర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ కాకినాడ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు బెండా విష్ణు, యార్లగడ్డ రామచంద్రరావు,శ్రీ బాలా త్రిపుర సుందరి ఆలయ చైర్మన్ పెద్ది రత్నాజీ,జడ్పీటీసీ నులుకుర్తి రామకృష్ణ(కిట్టు)తో పాటు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎడిటోరియల్

## అగ్ర రాజ్యంలో తెలుగు జెండా రెపరెపలు!

ఉన్నత విద్య, ఉద్యోగాల కోసం భారత్ నుంచి పెద్ద ఎత్తున ఏటా అమెరికాకు వెళ్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే అమెరికాలో ఉంటున్న భారతీయుల సంఖ్య 5 మిలియన్లు (50 లక్షలు) దాటిపోయింది. అమెరికాకు భారీ ఎత్తున వెళ్తున్నవారిలో మన తెలుగు రాష్ట్రాలవారు కూడా ఉంటున్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందినవారు ఉన్నత చదువుల కోసం, ఉన్నత ఉద్యోగాల కోసం అగ్ర రాజ్యానికి పయనమవుతున్నారు. ఈ నేపథ్యంలో మునుపెన్నడూ లేని రీతిలో అమెరికాలో తెలుగు మాట్లాడేవారి సంఖ్య గణనీయంగా పెరిగింది. 2016లో అమెరికాలో తెలుగు మాట్లాడేవారి సంఖ్య 3,20,000 మంది ఉండగా 2024 నాటికి ఈ సంఖ్య 1.23 మిలియన్లకు పెరగడం విశేషం. స్టాటిస్టికల్ అట్లాస్, అమెరికా జనాభా లెక్కల ప్రకారం.. ఆ దేశంలో తెలుగు మాట్లాడేవారిలో ఇటీవల అమెరికాకు వచ్చిన విద్యార్థులతోపాటు ఇప్పటికే అక్కడ నివాసం ఉంటున్న నాలుగో తరం వారు కూడా ఉన్నారు. ఇక భారతీయ టెకీలు.. ముఖ్యంగా తెలుగు టెకీలు అత్యధికంగా ఉండే కాలిఫోర్నియాలోనే అత్యధికంగా తెలుగు భాషను మాట్లాడుతున్నారు. ఇక్కడ 2 లక్షల మంది తెలుగు మాట్లాడేవారు ఉన్నారు. కాలిఫోర్నియా తర్వాత రెండో స్థానంలో టెక్సాస్ నిలిచింది. ఇక్కడ లక్షన్నర మంది ఉన్నారు. మూడో స్థానంలో న్యూజెర్సీ నిలిచింది. ఇక్కడ తెలుగు మాట్లాడేవారు 1,10,000 మంది ఉండటం విశేషం. కాలిఫోర్నియా, టెక్సాస్, న్యూజెర్సీ తర్వాత ఇల్లినాయిస్ (83,000), వర్జీనియా (78,000), జార్జియా (52,000) వంటి రాష్ట్రాల్లో కూడా గణనీయ సంఖ్యలో తెలుగు మాట్లాడేవారున్నారు. అమెరికాలో ఈ రాష్ట్రాలన్నింటిలోనూ తెలుగు మాట్లాడే జనాభా నాలుగు రెట్లు పెరగడం విశేషం. దీంతో అమెరికాలో అత్యధికంగా మాట్లాడే 350 భాషల్లో తెలుగు ఇప్పుడు 11వ స్థానంలోకి దూసుకొచ్చింది. ప్రతి ఏటా అమెరికాకు 60 వేల నుంచి 70 వేల వరకు తెలుగువారు వస్తున్నారు. వీరిలో పదివేల మంది హెచ్1బీ వీసా హోల్డర్లే. ఎన్నో ఏళ్ల క్రితం అమెరికా వెళ్లిపోయిన పాతతరం తెలుగువారు అక్కడ ఎంటర్ ప్రెన్యూర్లుగా ఉన్నారు. కాగా కొత్తతరంలో 80 శాతం మంది ఐటీ, ఫైనాన్స్ రంగాల్లో స్థిరపడ్డారు. కాగా అమెరికాలో అత్యధికంగా మాట్లాడే భారతీయ భాషగా హిందీ నిలిచింది. హిందీ తర్వాత గుజరాతీ మాట్లాడేవారు ఎక్కువగా ఉన్నారు. ఈ రెండు భాషల తర్వాత తెలుగు మూడో స్థానంలో ఉంది. ఇండియన్ మొబిలిటీ రిపోర్ట్ 2024 ప్రకారం.. అమెరికాలో మొత్తం భారతీయ విద్యార్థుల్లో 12.5 శాతం మంది తెలుగు విద్యార్థులే కావడం గమనార్హం.

## కైకలూరు మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్ కు వ్యతిరేకంగా ఫ్లెక్సీలు.

జనసేన నేత కొల్లి వరప్రసాద్ పేరుతో ఫ్లెక్సీలు ఏర్పాటు.
అన్యాయం జరిగిన జనసేన నాయకులకు న్యాయం జరిగే వరకూ నా పోరాటం ఆగదు కొల్లి బాబి.
2019 నుండి2024 వరకు దూలం చేసిన దాడులు అంటూ ఫ్లెక్సీలు



**: కైకలూరు జులై 8 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా, కైకలూరు నియోజకవర్గం, కైకలూరులో మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరావు వ్యతిరేకంగా పలుచోట్ల ఫ్లెక్సీలు వెలిశాయి. ఆ ఫ్లెక్సీలు జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ పేరుతో ఏర్పాటు చేశారు. అయితే 2019 నుండి 2024 వరకు మాజీ ఎమ్మెల్యే డీఎన్ఆర్ చేసిన అవినీతి అక్రమాలు అంటూ ఆ ఫ్లెక్సీలో సుమారు 27 పాయింట్లతో మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు చేసిన అన్యాయాలు, అక్రమాలు అంటూ ఫ్లెక్సీ లో రాయడం జరిగింది. ఆ రాసిన వాటిలో తెలుగుదేశం మరియు జనసేన నాయకులు కార్యకర్తలపై చేసిన దాడులు, అన్యాయాలు ఫ్లెక్సీలు ప్రస్తావించడం జరిగింది. అంతేగాక జనసేన నాయకులు తెలుగుదేశం నాయకులు పై జరిగిన దాడులను ముఖ్యంగా ప్రస్తావించడం జరిగింది. ఫ్లెక్సీ చివరి భాగంలో ఇవే కాదు ఇంకా త్వరలో కైకలూరులో జరిగిన అన్యాయాలు అక్రమాలు బయటపెడతామంటూ ఫ్లెక్సీలు రాసి ఉంచడం విశేషం, అంతేగాక జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే చేసిన అక్రమాలు అన్యాయాలు త్వరలో బయటపెడతామంటూ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో డిఎన్ఆర్ బాధితులు ఉన్నారని అన్ని అక్రమాలు, అన్యాయాలు, రౌడీయిజాలు దాడులు త్వరలో బయటపెడతానని అన్యాయం జరిగిన జనసేన నాయకులకు న్యాయం జరిగే వరకూ నా పోరాటం ఉంటుందని జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ తెలియజేశారు.

## చిలుక సందేశం




అపనిందలు బహు హేయము
ఎవరి మీద వేయరాదు
జీవకోటి సమానము
చులకనగా చూడరాదు
మానవత్వమే హేమము
మౌనంగా ఉండరాదు
పొరపాటున అన్యాయము
ఎవరికీ చేయరాదు
చురుకుదనమే అవసరము
బద్ధకం పనికిరాదు
దరహాసం మనోహరము
దూరం చేసుకోరాదు
పుస్తకం హస్తభూషణము
ఎన్నడూ వీడరాదు
కన్నవారు అపురూపము
కన్నీరు పెట్టించరాదు

**-గద్వాల సోమన్న**
9966414580

## వైయస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి.



**హైదరాబాద్/ఎల్బీనగర్, జూలై 8,(వార్తాప్రభ):** దివంగత మహానేత డా. వైయస్.రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు కొత్తపేట డివిజన్ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గౌడ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే దేవీరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల కోసం ఎంతో తోడ్పాటును అందించిన మహానేత డా. వైయస్సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# అతి త్వరలో వినియోగంలోకి జిల్లాలోని ఇసుక రీచ్ లు

■ అవసరమైన అనుమతుల కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు ■ ప్రత్యామ్నాయంగా సరిహద్దు జిల్లాల నుండి ఉచిత ఇసుక పొందే అవకాశం ■ పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్, ఇసుక కమిటీ చైర్మన్ చదలవాడ నాగరాణి



**ఏలూరు,జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** సాధ్యమైనంత త్వరగా జిల్లాలోని ఇసుక రీచ్ లను వినియోగంలోకి తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నామని, అప్పటి వరకు జిల్లా వాసులు సమీపంలోని కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాలలోని ఇసుక నిల్వ కేంద్రాల నుండి ఉచిత ఇసుక పొందవచ్చని పశ్చిమ గోదావరి కలెక్టర్ మరియు జిల్లా ఇసుక కమిటీ చైర్మన్ చదలవాడ నాగరాణి తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో మూడు ఇసుక కేంద్రాలు భీమవరం, నర్సాపురం పట్టణాలకు 50- 60 కి.మీ.ల దూరంలో ఉన్నాయని, జిల్లాలోని 5 మండలాలకు అతి సమీపంలో ఉన్నాయని కలెక్టర్ వివరించారు. నిడదవోలు మండలం పందలపర్రు కేంద్రంలో 52,082, పెరవలి మండలం పెండ్యాల కేంద్రంలో 1,46,249, ఉసులుమర్రులో 33,065 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందన్నారు. కోనసీమ జిల్లాలో మూడు ఇసుక నిల్వ కేంద్రాలు 15-30 కి.మీ.ల దూరంలో, జిల్లాలోని 5 మండలాలకు అతి సమీపంలో ఉన్నాయన్నారు. రావులపాలెం మండలంలోని రావులపాడు-1 కేంద్రంలో 34,171, రావులపాడు-2లో 82,950, కొత్తపేట కేంద్రంలో 25,897 మెట్రిక్ టన్నులు సిద్ధంగా ఉందన్నారు. జిల్లాలోని ఆచంట, పెనుగొండ మండలాలలోని ఆరు ఓపెన్ ఇసుక రీచ్‌లు పనిచేయడంలేదని కలెక్టర్ సి.నాగరాణి వివరించారు. విభిన్న అనుమతులు పొందవలసి ఉందన్నారు. యలమంచిలి, నర్సాపురం ప్రాంతాలలో ఐదు డీ-సిల్టేషన్ పాయింట్లు ఉండగా, జలవనరుల శాఖ, కాలుష్య నియంత్రణ మండలి నుండి అనుమతులు తీసుకోవలసి ఉందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని ఆరు ఇసుక కేంద్రాలలో ఎటువంటి నిల్వలు లేవని చదలవాడ నాగరాణి వివరించారు. రేవుల వద్ద వాహనంలోకి ఇసుక లోడింగ్ ఖర్చు, ప్రయాణ ఖర్చులు, ప్రభుత్వం వారికి చెల్లించవలసిన సీనరేజ్, జీఎస్టీ తదితర ఖర్చులు మాత్రమే ఉంటాయన్నారు. మైన్స్ అండ్ జియాలజీ వెబ్ సైట్ లో పూర్తి వివరాలు ఉన్నాయని, వినియోగదారులు తమ ఆధార్, ఇతర ధ్రువీకరణ పత్రాలను చూపి ఇసుక పొందవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. వినియోగదారుడి నుంచి డిజిటల్ పేమెంట్ కు మాత్రమే అనుమతి ఉంటుందని నాగరాణి స్పష్టం చేసారు. ఒక వ్యక్తికి ఒక రోజులో కేవలం 20 టన్నులు మాత్రమే తీసుకు వెళ్ళడానికి అనుమతి ఉంటుందన్నారు. స్టాక్ పాయింట్ల నుండి ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు మాత్రమే ఇసుకను పొందడానికి అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద వాహనాలలోకి లోడింగ్ చార్జీలు, ప్రభుత్వానికి చెల్లించవలసిన సీనరేజ్, తదితర ఖర్చులు చెల్లిస్తే సరిపోతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల విస్తృత ప్రయోజనం దృష్ట్యా ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన ఉచిత ఇసుక విధానాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఉచిత ఇసుక పధకం అమలుపట్ల తెదేపా నాయకులు హర్షం

■ 46 వ డివిజనులో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**విజయవాడ పశ్చిమ జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెదేపా అధినేత చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నందుకు 46వ, డివిజనులో తెదేపా నాయకులు సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. 46వ డివిజన్ లో కలరహాస్పిటల్ సెంటర్ లో నవ్యంధ్రప్రదేశ్ కి 4వ సారి తెలుగుదేశంపార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు గారు ప్రమాణ స్వీకరం చేసిన మొదటి నెలలో నే రాష్టం మొత్తం కి ఇచ్చిన మాట ప్రకారం ఉచిత ఇసుక పంపిణి ఇస్తున్నారు. రాష్ట్ర బి సి నాయకులు గుర్రం కొండ సి ఎమ్ నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా గుర్రం కొండా మాట్లాడుతూ....ఐదేళ్ళ అరాచక పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి నెల ఒకటో తేదీనే జీతాలు అందుకునే విషయాన్ని మర్చిపోయారని ఎన్డీయే కూటమి పాలనలో ప్రభుత్వ ఉద్యోగులు ఫస్ట్ తారీఖునే జీతాలు అందుకొన్నారని,అలాగే 95 శాతం లబ్ధిదారులకు ఫస్ట్ తారీఖునే పింఛన్లు అందించిన ఘనత తెదేపా పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కే సాధ్యమైనందున తెదేపా నాయకులు సంబరాలు చేసుకొంటూ ... .నేడు పేదలకు ఉచిత ఇసుక సరఫరా హామీ అమలుకు శ్రీకారం చుట్టిన సందర్భంగా....సి ఎమ్ చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 46వ డివిజన్ అధ్యక్షులు ధీటి ప్రభు దాస్,బీజేపీ నాయకులు కోరగంజి భాస్కర్ రావు ,క్లస్టర్ ఇంచార్జ్ పోతినీడు లోకేష్ ,మురళి కృష్ణ ,సుభాని ఫ్రెండ్స్ సర్కిల్,పాలవై దాసు,శ్రీను నాయక్,చుక్క నరేష్,జి.రాజు,సాధిక్, కిషోర్ నాయక్, బేవార లోకోష్, మధు,నల్లూరి అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## దేవీ ఉపాసకురాలు శ్రీశ్రీశ్రీ తమ్మిన రవీనా ఆధ్వర్యంలో బెజవాడ కనకదుర్గమ్మ కి ఆషాఢ సారె సమర్పణ



**విజయవాడ పశ్చిమ జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆషాడ మాసం సంప్రదాయం ప్రకారం ఆషాడ సారె సమర్పణ కార్యక్రమం ఆదివారం దేవీ ఉపాసకురాలు శ్రీ శ్రీ శ్రీ తమ్మిన రవీనా ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ దుస్తులు ధరించిన నిండు ముత్తైదువులు,యువతులు ఈ బెజవాడ కనకదుర్గమ్మ సారె సమర్పణ వేడుకలా నిర్వహించారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని చిట్టినగర్ కుండల మార్కెట్ లో వున్న శ్రీ శ్రీ శ్రీ గంగా దుర్గా మారెమ్మ విశ్వేశ్వరస్వామి దేవస్థానం ఉపాసకురాలు తమ్మిన రవీనా భక్త బృందం లయబద్ధంగా ముందుకు కదలగా కన్నుల పండుగగా అమ్మవారి ఆషాఢ సారె ముందుకు సాగింది. మహిళలు కోలాటం, కేరళ వాయిద్యాలు, గరడి సేవ,డప్పులు మధ్య సాగిన ఈ కార్యక్రమంలో పలు రకాల స్వీట్స్,పండ్లు,అరటిపండ్లు, తమలపాకులు, సంప్రదాయ పిండి వంటలు, పట్టు చీరలు తీసుకుని పవిత్ర ఆషాఢ చీర ముందుకు సాగింది. గణాచారుల సంఘం సభ్యులు నృత్యాలతో చిట్టినగర్ కండల మార్కెట్ నుండి బయలు దేరిన ఈ ఆషాఢ సారె చిట్టినగర్, వాగు సెంటర్,శ్రీనివాస్ మహల్,కొత్తపేట నెహ్రూ సెంటర్,బ్రాహ్మణ వీధి, మీదుగా రథం సెంటర్ నుండి ఇంద్రకీలాద్రిపై కి చేరుకొన్నారు. అక్కడ ఆషాఢ సారె సమర్పించారు. ఈ సందర్భంగా దేవీ ఉపాసకురాలు శ్రీ శ్రీ శ్రీ తమ్మిన రవీనా మాట్లాడుతూ..... నగర ప్రజలు, రాష్ట్ర,దేశ,ప్రపంచ ప్రజలు, అన్ని రకాల జీవరాసులు సుఖ సంతోషాలు విలసిల్లాలని అమ్మవారిని వెదుకొన్నట్టు తెలిపారు.

## న్యాయవాదులపై దాడి అమానుషం

తొర్రూర్ లోనిరసన తెలిపిన బార్ అసోసియేషన్ సభ్యులు




**తొర్రూర్ జూలై 8 (వార్తా ప్రభ)** తెలంగాణ రాష్ట్రంలో న్యాయవాదులుగా పనిచేస్తున్నవరంగల్, భద్రాచలం కి చెందిన న్యాయవాదు లు వినయ్ కుమార్, కృష్ణ ప్రసాద్ ల పై జరిగిన పోలీసుల దాడిని పోలీస్ వారు ప్రదర్శించిన తీరును ఖండిస్తూ తొర్రూర్ పట్టణానికి చెందిన బార్ అసోసియేషన్ న్యాయవాదులుతమ కోర్టు విధులను బహిష్కరించి సోమవారం తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ బాధ్యులు మాట్లాడుతూ ఇటీవల న్యాయవాదులపై కక్షి దారులు పోలీసుల దాడులు ఎక్కువయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. బాధింపబడే వారి పక్షాన అహర్నిశలు పోరాటం చేస్తున్న న్యాయవాదులపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మంచి పరిణామం కాదని వారు అన్నారు. అంతేకాకుండా న్యాయవాదులపై ఇలాంటి పరిణామాలు మళ్ళీ జరగకుండా ఉండేందుకు, వీటిని అరికట్టేందుకు న్యాయవాదుల రక్షణ చట్టాన్ని ప్రవేశపెట్టాలని, ఇప్పటివరకు జరిగిన సంఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కల్వకోలను ప్రవీణ్ రాజ్, జనరల్ సెక్రెటరీ ఆర్కే గణపురం, ఉపాధ్యక్షులు అలువాల శ్రీశైలం, ట్రెజరర్ సైదులు, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీ నాగరాజు మాదగాని న్యాయవాదులు ప్రేమ్ చందర్, బండపల్లి వెంకన్న, వల్లపు మహేష్, అజయ్ కుమార్, పొడకంటియాకాంబ్రం, వల్లపు మధుసూదన్, రఘురాం రెడ్డి, వెంకటరత్నం , వల్లపు ఐలోని, బొల్లం వెంకటేష్, మైల పాక అశోక్, నగేష్, ధరావత్, లింగాల శీను, జెల్లా భాస్కర్, గంపల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు...



**రెడ్డిగూడెం జూలై 8 (వార్తాప్రభ ప్రతినిధి ):** రెడ్డిగూడెం లో డా. వై ఎస్. రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు లో జడ్పీటీసీ సభ్యులు పాలంకి విజయభాస్కర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్ఆర్...ఆ పేరు ఓ ప్రభంజనం. నవ్వులో స్వచ్ఛత, పిలుపులో ఆత్మీయత, మాట తప్పని, మడమ తిప్పని గుణంతో ఆయన ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. అభివృద్ధి, సంక్షేమాలును సమపాళ్లలో మేళవించి చూపిన మహోన్నత నాయకుడు వైఎస్ఆర్. మహానేతను కోల్పోయి15 ఏళ్ళు గడిచిపోయాయి. కానీ ఆ జ్ఞాపకాలు చెరిగిపోలేదు. ఆ రూపం చెదిరి పోలేదు అని తెలుపుతూ వైఎస్ఆర్ విగ్రహాలకు, చిత్రపటాలుకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల మండల పార్టీ అధ్యక్షులు బాలాగని తిరుపతి రావు,ఉయ్యూరు భరత్ కుమార్ రెడ్డి,సర్పంచ్ మల్లాది రాణి,కుప్పిరెడ్డి వెంకటరెడ్డి,బత్తుల వెంకటేశ్వర రెడ్డి(పెదబాబు ),ఉయ్యూరు సత్యనారాయణ రెడ్డి,గుడిసె ప్రభాకర్ రెడ్డి,పాలంకి సురేష్ రెడ్డి, తొర్లికొండ వెంకట రమణ,శెటిపల్లి వెంకటేశ్వర రావు, మైలమాల కాంతారావు,మండల కోఆప్షన్ సభ్యులు షేక్ బుడే సాహెబ్,మండల బూత్ కన్వీనర్ రాము,బీమిరెడ్డి గోపి రెడ్డి,చిన్నం మోహన్,యువజన నాయకులు బత్తుల నాగిరెడ్డి, వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా మహానేత వైయస రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**అనుముసముద్రంపేట జులై 8 (వార్తాప్రభ)** దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఏఎస్పేట మండలంలో వైయస్సార్సీపి నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఏ ఎస్ పేట మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి జడ్పిటిసి సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మ మండల కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని భాష లఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ఆర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పేటలోని బస్టాండ్ సెంటర్లో ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి కార్యకర్తలు నాయకులు అభిమానులకు పంచిపెట్టారు అలాగే స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి న వ్యక్తి డాక్టర్ వైఎస్ఆర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు కాటూరు జనార్దన్ రెడ్డి అంబవరపు కోటిరెడ్డి సయ్యద్ సందాని భాషా సూర శ్రీనివాసులు రెడ్డి అల్లంపాటి కొండారెడ్డి రమేష్ రహమతుల్లా కొల్లా వెంకటేశ్వర్లు వెంకటేశ్వర్లు రెడ్డి ఖాదర్ బాషా అయిత వెంకటేశ్వర్లు వివిధ గ్రామాలకు చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెంలో ఘనంగా వైఎస రాజశేఖరరెడ్డి జయంతి



**రెడ్డిగూడెం జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి):** రెడ్డిగూడెం ఎస్సీవాడ లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 75 వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. వైస్ ఎంపీపీ చాట్ల రాబర్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అన్ని వర్గాల ప్రజలకు గొప్ప పరిపాలన అందించిన మహనీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి అని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి ని పరుగులు పట్టించి విద్యా వైద్య సేవలు అందించిన పాలనా దక్షత కలిగిన డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 75 వ జయంతి జరుపుకోవడం సంతోషదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మల్లాది రాణి, ఏడో నెంబర్ చాట్ల ఇమ్మానియేలు ఎనిమిదో వార్డ్ నెంబర్ చాట్ల రత్తయ్య, చింతిరాల చిన్న వెంకటేశు చింతిరాల ఆమోసు మాతంగి కుమారస్వామి మల్లాది సత్యనారాయణ అడిమల్లి గున్నమ్మ చింతిరాల చంటి చింతిరాల నాగరాజు కటారపు కోడెదాసుమరియు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మీడియా మిత్రుని జన్మదిన వేడుకలు

**. విస్సన్నపేట జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ నందు 19 97- 98 టెన్త్ ఫ్రెండ్స్ సర్వీసె సొసైటీ అధ్యక్షుడు జర్నలిస్ట్ కోపూరి సుబ్బారావు జన్మదిన వేడుకలను మీడియా మిత్రులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పి శాంతభూషణం మేకల కిరణ్ జంగం కిరణ్ ఇసాక్ దుర్గాప్రసాద్ బాబ్జి అరుణ్ ప్రసాద్ రవి రాజేష్ రావణబ్రహ్మ వెంకటేశ్వరరావు (బుడ్డ) సర్వేశ్వరరావు తదితర మీడియా మిత్రులు పాల్గొన్నారు.



# పేద ప్రజల దేవుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి

## జయంతి వేడుకలలో వైఎస్ఆర్సిపి నాయకులు



**ఇబ్రహీంపట్నం జూలై 08(వార్తా ప్రభ ప్రతినిధి):–** పేద ప్రజల దేవుడు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు ఇబ్రహీంపట్నం వైఎస్ఆర్సిపి నాయకులు. వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలను ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ గాంధీ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. వైయస్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాడు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల దేవుడుగా మారారని తెలిపారు. వారి అడుగుజాడలలో వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సైతం నిత్యం ప్రజా సంక్షేమం కోసమే తపనపడ్డారని, ఎప్పుడు మంచి చేసే విధంగా ఆలోచన చేస్తారని అన్నారు. ఆయన విగ్రహాలను తగలబెట్టడం, ధ్వంసం చేయడం హేయమైన చర్యని ప్రజలు ఏమాత్రం సహించరని, వాటిని మానుకోవాలని హితవు పలికారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైన వైఎస్సార్సీపీ జెండాను మాత్రం వదలమని, విపక్షంలో ఉండి ఎప్పుడూ ప్రజల కోసం పోరాడుతూనే ఉంటామని తెలిపారు.

**ఫ్లెక్సీల తొలగింపు తో వైకాపా శ్రేణుల ఆగ్రహం** సోమవారం నాడు ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం వద్ద జలవనరుల శాఖ మంత్రి పర్యటన ఉండటంతో భారీగా చేరుకున్న టిడిపి శ్రేణులు గాంధీ విగ్రహం వద్ద హడావిడి చేశారు. దీంతో పోలీసులు ముందుగానే అప్రమత్తమై రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంత్రి పర్యటన తర్వాత చేసుకోవాలని వైసిపి శ్రేణులను కోరారు. వారు అంగీకరించడంతో అంత ప్రశాంతంగా జరిగింది. మున్సిపల్ అధికారులు వైసీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఫ్లెక్సీలను తొలగించడంతో వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ కక్ష సాధింపులో ఆగంగా చేస్తున్న ఇలాంటి వాటిని ప్రజలు సహించరని తప్పకుండా ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని అన్నారు.

# ఉచిత ఇసుక విధానం అమలుకు చర్యలు- జాయింట్ కలెక్టర్!!!

**మచిలీపట్నం జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం సోమవారం జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం



సాయంత్రం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో గనులు, రవాణ, ఇరిగేషన్, ఏస్ఈబి, ఆర్డీవోలు, ఇతర అధికారులతో జిల్లాలో ఉచిత ఇసుక విధానం అమలకు తీసుకోవాల్సిన చర్యలపై ఆమె చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలన్నారు. గనులు, రవాణ, భూగర్భ జల, ఎన్ఫోర్స్మెంట్, సంబంధిత శాఖలు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనధికార ఇసుక తవ్వకాలు, అక్రమ రవాణా అరికట్టేందుకు అవసరమైన చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని ఎస్ఈబి అధికారులకు సూచించారు. ఇసుక రీచ్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసిన ప్రదేశాలను గుర్తించాలని, అక్రమ మైనింగ్ అరికట్టుటకు నిఘా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా, రెవెన్యూ డివిజన్ల స్థాయిల్లో కమాండింగ్ కంట్రోల్ రూమ్ లు, అదేవిధంగా సంబంధిత అధికారులతో కూడిన డివిజన్, మండల స్థాయి విజిలెన్స్ కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఎస్పి జి.వెంకటేశ్వరరావు, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు రెవెన్యూ డివిజన్ల అధికారులు ఎం వాణి, పి పద్మావతి, డి రాజు, గనులశాఖ ఏడి ప్రతాపరెడ్డి, డిపిఓ ఎస్ వి నాగేశ్వర నాయక్, ఎస్ఈబి సూపర్నెంట్ జి గంగాధర్ రావు, భూగర్భ జల, రవాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఎంఈఓ 2 కి కొత్త జాబ్ చార్ట్ ఇవ్వాలి

■ వీరిని మండల పరిషత్ విద్యాశాఖ అధికారిగా పేరు మార్చాలి. ■ మండల పరిషత్ లో పనిచేసే ఎస్ జి టి మరియు స్కూల్ అసిస్టెంట్ ల జీతాలు చెల్లింపు మరియు ఇతర అన్ని అధికారాలు ఎంఈఓ 2 కే ఇవ్వాలి ■ నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్

**విజయవాడ, జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో పనిచేసే మండల విద్యాశాఖ అధికారి 2 పోస్ట్ కు మండల పరిషత్ విద్యాశాఖ అధికారిగా పేరు మార్చి మండల పరిషత్ పాఠశాలలో మండల పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల జీతాల చెల్లింపు అధికారాలు మరియు తనిఖీ అధికారాలు మరియు శాఖ పరమైన అన్ని అధికారాలను ఎంఈఓ 2 కు బదలాయించాలని నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కరణం హరికృష్ణ మరియు శ్రీనివాస్ రావు ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వీరికి ప్రత్యేకమైన ఆఫీసును ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలని ఆ ఆఫీస్ లో పనిచేయడానికి కావలసిన సిబ్బందిని కూడా నియమించాలని తద్వారా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులకు తగిన సూచనలు ఇవ్వటానికి విద్యావ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దటానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. పంచాయతీరాజ్ వ్యవస్థలో పనిచేసే ఉపాధ్యాయులకు పదోన్నతులకు తొలిమెట్టుగా వీటిని చూడాలని ఎంఈఓ 2 మరియు ప్రధానోపాధ్యాయులలో సీనియర్లకు డిప్యూటీ విద్యాశాఖ అధికారుల పోస్టులకు పదోన్నతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. పర్యవేక్షణ అధికారుల కొరత వలన విద్య వ్యవస్థ కుంటుపడినందున గత ప్రభుత్వం ఇచ్చిన ఎంఈఓ 2 పోస్టులు సరైన క్రమంలో ఉపయోగించుకోవడం ద్వారా ప్రాథమిక విద్యా వ్యవస్థను బలోపేతం చేయటానికి ఇది ఒక అవకాశం గా ప్రభుత్వం భావించాలని కోరారు.



బెజవాడ బార్ అసోసియేషన్ లో దివంగత సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్న బెజవాడ బార్ అసోసియేషన్ నాయకులు, అడ్వకేట్లు **వార్తా ప్రభ విజయవాడ**

# 47 వ,డివిజనులో కూరాకుల నాగ ఆధ్వర్యంలో ఘనంగాదివంగత వైఎస్ ఆర్ 75 వ జయంతి వేడుకలు



**విజయవాడ పశ్చిమ జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేటి రోడ్ లో గల 47వ డివిజన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం నందు డివిజన్ అధ్యక్షుడు కూరాకుల.నాగ ఆధ్వర్యంలో వైయస్సార్ జన్మదిన వేడుకల్లో భాగంగా ముందుగా నగర మేయర్ శ్రీమతి రాయన భాగ్యలక్ష్మి చేతులమీదుగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం పశ్చిమ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ ఆసిఫ్ జన్మదిన కేక్ కటింగ్ మరియు పేద ప్రజలకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి మరణించి 15 సంవత్సరాలైనా ఉమ్మడి రాష్ట్రంలో ఆయన జన్మదినోత్సవాలు పార్టీలకు అతీతంగా జరుపుకోవాలని పేద ప్రజల గుండెల్లో నిలిచాడు అంటానికి ఇదే నిదర్శనం అని అలాగే పేద ప్రజలకు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అనేక సంక్షేమ పథకాలు అందించి ఆరోగ్య ప్రదాతగా కలియుగ భగీరథుడిగా రైతులకు మేలు చేసే అనేక ప్రాజెక్టులు నిర్మించి పేద ప్రజలకు రియంబర్స్మెంట్ ద్వారా ఉన్నత చదువులకు అవకాశం కల్పించిన ఏకైక వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డినే అన్నారు. వారి వారసులుగా ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అదే బాటలో నడిచి ఆరోగ్యానికి ఇటు చదువులకు విదేశీ విద్యకు రైతు భరోసా వంటి అనేక సంక్షేమ పథకాలను అందించి పేద ప్రజలకు చేరువయ్యారని వారి అడుగుజాడల్లోనే పార్టీ నాయకులు కార్యకర్తలు నడవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ దేరంగుల. వెంకటరమణ,పాత శివాలయం చైర్మన్ బొమ్ము.మధు గారు, ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బోయళ్ళ.రాజేష్, ట్రేడ్ యూనియన్ నగర కార్యదర్శి సోమిశెట్టి. వెంకటేష్ , షేక్ రషీద్ ,మజ్జి.శ్రీను ,మహిళ నాయకులు నన్నం దుర్గా ,విజయలక్ష్మి ,కుంభ. నాగేశ్వరరావు,వాంద్రసి మోహన్, కర్రీ గౌరీ ,సంకాబత్తుల అశోక్, గాలి నాగరాజు,గాలి దుర్గారావు, ,దారాలాజరు జాషువా. తదితర నాయకులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట బాధితులకు మెరుగైన వైద్యం కోసం ఎంత ఖర్చైనా వెనుకాడదేది లేదు

■ విజయవాడలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ■ బాధితులను పరామర్శించిన కేశినేని శివనాథ్ (చిన్ని) ■ బాధిత కుటుంబాలతో మాట్లాడిన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

■ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు



**విజయవాడ పశ్చిమ జులై 8 :వార్తా ప్రభ ప్రతినిధి** జగ్గయ్యపేట మండలం బోదవాడ గ్రామంలో అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలుడు సంఘటన దురదృష్టకరం. ఈ ప్రమాదంలో గాయపడిన బాధితులందరికీ మెరుగైన వైద్యం అందించాలనీ, ఆ నిమిత్తం ఎంత ఖర్చైనా ఆలోచించకుండా వైద్య సదుపాయాలు కల్పించాలని వైద్యాధికారులకి విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశించారు. అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంలో గాయపడి గొల్లపూడి ఆంధ్రహాస్పటల్, తాడేపల్లి మణిపాల్ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న 15 మందిని సోమవారం ఎంపి కేశినేని శివనాథ్ స్థానిక టిడిపి నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ ఘటనలో మొత్తం 16 మంది గాయపడగా ఆవాల వెంకటేశ్ మృతి చెందాడు. ముందుగా ఆంధ్రా హాస్పటల్ ఐసియూలో చికిత్స పొందుతున్న జి.గోపి నాయక్ (34), బి.శివనారాయణ (45), సైదా (33), రవికుమార్ (20), బాలాజీ ( 28) , అరవింద యాదవ్ ( 27) , గుడ్డు కుమార్ ( 20), శుభం సోమి (25) లను పరామర్శించారు.ఐసియులో చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితి గురించి, వారికి జరుగుతున్న వైద్య చికిత్స గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వీరిలో జి.గోపి నాయక్, బి.శివనారాయణ కు తీవ్రంగా గాయాలు కావటంతో 48గంటలు అబ్జర్వేషన్ లో పెట్టారు. బాధిత కుటుంబ సభ్యులను ఎంపి కేశినేని శివనాథ్ కలిసి వారికి ధైర్యం చెప్పారు. బాధితుల ఆరోగ్య పరిస్థితి ఎలా వుందనే విషయం ఎవరు చెప్పటం లేదని ఎంపి కేశినేని శివనాథ్ కి బాధిత కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేయగా, ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వివరాలు చెప్పాలని వైద్యాధికారులకి చెప్పటం జరిగింది. అనంతరం తాడేపల్లి మణిపాల్ హాస్పటల్ ఐసియూలో చికిత్స పొందుతున్న బి.స్వామి(28), పి.అరుణ రావు (39), వేముల సైదులు ( 40), డి. వెంకటేశ్వరరావు ( 32),దినేష్ కుమార్ ( 29), నాగేంద్ర ( 27), బి. సింగ్ ( 26) లను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) మీడియాతో మాట్లాడుతూ ఈ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఆవాల వెంకటేశ్ మృతి చెందటం దురదృష్టకరమైన సంఘటనగా పేర్కొన్నారు. ఈ సంఘటన గాయపడిన, మృతి చెందిన వాళ్ల కుటుంబ పరిస్థితి గురించి సీఎం చంద్రబాబు నాయుడికి తెలియజేస్తామన్నారు. అలాగే ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటమన్నారు. మృతుడి కుటుంబానికి 50 లక్షల రూపాయలు కంపెనీ ఇవ్వటం జరిగింది. తీవ్రంగా గాయపడిన బాధితుల కుటుంబాలకు తక్షణం 25 లక్షల రూపాయలు, స్వల్పంగా గాయపడిన వారికి 5 లక్షల రూపాయాలు కంపెనీ యాజమాన్యం చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా వుండేందుకు ఫ్యాక్టరీల్లో తనిఖీలు నిర్వహిస్తామన్నారు.అలాగే ఈ సంఘటన పై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని ఎంపి కేశినేని శివనాథ్ చెప్పటం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎమ్.ఎస్ బేగ్, తెలుగుదేశం సీనియర్ నాయకులు శావల దేవదత్తు, .. కొట్టూరు సత్యనారాయణ పాల్గొన్నారు.





జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కర్ ను అభినందిస్తున్న అలేఖ్య ఇన్ఫ్రా డెవలపర్స్ ఛైర్మెన్ ఎన్.ప్రభాకర్,ఏం.డి. ఆళ్ళ వెంకట్, అడ్వైజర్ ఏం.వెంకట్ రమణ మరియు అలేఖ్య ఇన్వెస్టర్స్ సతీష్, గంటయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు

–వార్త ప్రభ, హైదరాబాద్

# వైయస్సార్ అంటే చెరగని చిరునవ్వుకు నిదర్శనం మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వైసీపీ శ్రేణులు.



**కైకలూరు జూలై 8 (వార్తా ప్రభ)** వైస్సార్ అంటే ఒక అండా, వైస్సార్ అంటే ఒక ధైర్యం, వైస్సార్ అంటే చెరగని చిరునవ్వుకు నిదర్శనమని అటువంటి నాయకుని ఆశయాలు స్ఫూర్తి వనికిపుచుకున్న వారు మన జగన్, ఇటువంటి పరిస్థితిలో ప్రతి ఒక్కరు జగన్,తోడుగా నిలబడుతూ,అధికారం లేదని అధైర్య పడకుండా ప్రజా సమస్యలు ఎక్కడ ఉన్నా మనం వైస్సార్ కుటుంబ సభ్యులుగా ప్రతిఒక్కరం కలసి పాల్గొనాలని, ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని కార్యక్రమమునకు పెద్దఎత్తున తరలి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు మరియు కృతజ్ఞతలని తెలిపిన కైకలూరు వైస్సార్సీపీ మాజీ శాసన సభ్యులు దూలం



నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, వైసీపీ నాయకులు బివి రావు లు ఈ రోజు ఉదయం మరపురాని మహానేత మనసున్న మారాజు స్వర్గీయ డా. వైయస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి మహోత్సవము సందర్భంగా, కైకలూరు లోని సంత మార్కెట్ వద్ద వైస్సార్ విగ్రహము వద్ద జరిగిన జయంతి వేడుకలో పాల్గొని వైస్సార్ విగ్రహమునకు పూల మాల వేసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్ ను నాయకులతో కలసి కట్ చేసి ఘన నివాళులర్పించారు.మన ప్రతి అడుగు జగనన్న తో వేద్దాం, జగనన్న కు తోడుగా నిలుద్దాం, జయహో... వైస్సార్ అని రాజన్నా మీరు భౌతికంగా మాకు దూరమైనా ప్రతి గుండెలో మీరు జీవించి ఉంటారని వైస్సార్ గారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీపీలు, పార్టీ అధ్యక్షులు, వైస్ ఎంపీపీలు, ఏఎంసి చైర్మన్లు, వైస్ చైర్మన్లు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, పిఏసియస్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# "ప్రజావాణిలో 12 దరఖాస్తులు"

## జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్.



**హైదరాబాద్/ఎల్బీనగర్,జూలై 8 (వార్తప్రభ):** జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోనల్ పరిధిలో సమస్యల సత్వర పరిష్కారం కోసమే 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు నూతన జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.సోమవారం జోనల్ కమిషనర్ కార్యాలయంలో అధికారులు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మొత్తం 12దరఖాస్తులు నమోదయ్యాయి.ఇందులో టౌన్ ప్లానింగ్ 7,ఇంజనీరింగ్ 4, యు జి డి 1,శాఖకు సంబంధించి దరఖాస్తులు అందినట్లు తెలిపారు.సంబంధిత శాఖల ద్వారా సమస్యలను పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు.

# శ్రీ కామాక్షి స్వర్ణకార సంఘం సహకారంతో 20వ రోజు అన్న క్యాంటీన్ నిర్వహణ.

**కైకలూరు జూలై 8 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా,కైకలూరు నియోజకవర్గం, కైకలూరు మండలం,కైకలూరు లో కైకలూరు నియోజకవర్గం పెద్దాయన,శాసనసభ్యులు



డాక్టర్ కామినేని శ్రీనివాస్ సూచనలతో తెలుగుదేశం పార్టీ – జనసేన పార్టీ – భారతీయ జనతా పార్టీ (యన్.డి.ఏ కూటమి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటిన్ కైకలూరు పట్టణ శ్రీ కామాక్షి స్వర్ణకార సంఘం వారి సహకారంతో 20 వ రోజు అన్నా క్యాంటిన్ ను ప్రారంభించి రాష్ట్ర తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజీ),తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్(బాబి),వరహాపట్నం మాజీ సర్పంచ్ బోయిన శ్రీనివాసరావు, వెంకటాపురం మాజీ సర్పంచ్ కరేటి శ్రీహరి, తోట లక్ష్మీ, రమేష్ రాజు, పుప్పాల సూర్య ప్రకాశరావు,తులసి పూర్ణ,టేకి జయచారి,టేకి నాగలింగచారి,పెట్ల గంగాధర్ రావు,మానేపల్లి సాంబశివరావు,అనుపోజు నాగేశ్వరరావు,అనుపోజు రామకృష్ణ,వాడపల్లి పాండురంగ విఠల్,నలమాటి సూర్య కాశీ విశ్వనాథ్,గన్నవరపు దుర్గాప్రసాద్,ముంతా బ్రహ్మం,ముంతా బ్రహ్మాజీ,పెట్ల బ్రహ్మాజీ,గిరిజాల విజయేంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# కొంగంచెర్ల లో వైస్సార్ జయంతి



**పెడన ,జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కృష్ణాజిల్లా పెడన మండలం కంగచర్ల గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. గ్రామ సర్పంచి లోయ ఊహ ఆధ్వర్యంలో వైయస్సార్ నిర్వహించారు. సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పేద ప్రజలకు ఆయన చేసిన సేవలను సర్పంచ్ కొనియాడారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్థానిక పెద్దలు పాల్గొన్నారు

# రోడ్డుప్రమాదాల పట్ల అవగాహన



**కాకినాడ,జూలై 8 (వార్తాప్రభ) :** కాకినాడ మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో కాకినాడ పట్టణం జిలాని సెంటరులో రోడ్డుప్రమాదాల పట్ల అవగాహన కల్పించారు. ట్రాఫిక్ 1 ఇన్స్పెక్టర్ ఎన్.రమేష్, సిబ్బంది, కాకినాడ మండల లీగల్ సర్వీస్ అథారిటీ పానెల్ అడ్వకేట్ డా.వై. వసంత, కాకినాడ ఆర్టీవో బీవీ.మురళీకృష్ణ సిబ్బంది, కాకినాడ డిస్ట్రిక్టు రోడ్డు సేఫ్టీ మెడికల్ ఆఫీసర్ ఏవీ.పద్మావతి, సంయుక్తంగా నిర్వహించిన ట్రాఫిక్ అవగాన సదస్సులో భాగంగా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు వాహనదారులు హెల్మెట్ ధరించాలని,మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వల్ల కలిగే నష్టాలు,ద్విచక్ర వాహనాలకు అమర్చబడిన మోడీఫైడ్ సైలెన్సర్ల వల్ల వచ్చు శబ్ద కాలుష్యం వల్ల ప్రజలకు కలుగు ఇబ్బందులు, వాహనాలకు అమర్చిన డెఫెక్టివ్/సక్రమంగా లేని నెంబర్ ప్లేట్లు వల్ల కలుగు నష్టాలు,ఆటో డ్రైవర్లు ఆటోలలో పరిమితికి మించి పాసింజర్లను ఎక్కించరాదని, తల్లిదండ్రులు మైనర్లు అయిన వారి పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని,మోటార్ సైకిల్ పై ఇద్దరి కన్నా ఎక్కువ మంది ప్రయాణించరాదని తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం వాహన చోదకులకు అందరికీ పుష్పాలు పంచిపెట్టారు. ఇకపై, పైన తెల్పిన ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# గొర్రిపూడి ఎత్తిపోతల పథకం పంపు హౌస్ ను పరిశీలించిన సందీప్



**కాకినాడ రూరల్,జూలై 8 (వార్తాప్రభ) :** కరప మండలం గొర్రిపూడి గ్రామంలో గొర్రిపూడి – ఎత్తిపోతల పథకం పంప్ హౌస్ ను పరిశీలించి తగు చర్యలు తీసుకుని రైతులకు ఇబ్బందులు పడకుండా యధావిధిగా పంట పొలాలకు నీరు అందేలా చూడాలని సంభందిత అధికారులను స్థానిక నాయకులను సూచించిన కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ తనయుడు ,యువ నాయకుడు పంతం సందీప్ ,స్థానిక నాయకులు, అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ సొంత నిధులతో చేపట్టిన పూడిక, గుర్రపు డెక్క తీత పనులలో భాగంగా గ్రామంలో గుర్రపు డెక్క తీత పనులను పరిశీలించి,ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించి రైతులకు త్వరగా నీరు అందేలా చూడాలని స్థానిక నాయకులకు సూచించారు.

# బోటనీ ప్రాజెక్టు ఫెలో నియామకానికి దరఖాస్తులకు ఆహ్వానము

**మైలవరం,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక డా.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బోటనీ ప్రాజెక్టు ఫెలో నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇల్ల రవి సోమవారం ప్రకటనలో తెలిపారు.డిగ్రీ కళాశాల డిపార్ట్మెంట్ ఆఫ్ బోటనీ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఉచ్చతార్ శిక్ష అభియాన్ (రూసా)వారి ఆర్థిక సహాయంతో ప్రారంభమవుతుందని తెలియజేశారు. తూర్పు కనుమల్లో లభించే అంతరించి పోతున్న ఆర్కిడ్ మొక్కల గుర్తింపు మరియు వాటి అధ్యయనం అనే అంశంపై ప్రాజెక్టులలో పనిచేయడానికి ఆసక్తి గల వ్యక్తుల నుంచి దరఖాస్తులు కోరుచున్నామని ప్రిన్సిపాల్ రవి తెలిపారు.దరఖాస్తు చేసే వ్యక్తులు పీజీ బోటనీ గుర్తింపు పొందిన యూనివర్సిటీ లేదా సంస్థ నుంచి కంప్లీట్ చేసి ఉండాల ని, గేట్ /నెట్ /సెట్ /ఏపీ ఆర్ సెట్ ఉత్తీర్ణత పొందిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందన్నారు. ప్రాజెక్టు కాలం ఒక సంవత్సరం ఉంటుందని,పనితనము ను బట్టి రెండో సంవత్సరం పొడిగింపబడుతుందని వెల్లడించారు.ఆసక్తి గల అభ్యర్థులు తమ పూర్తి బయోడేటాను ఇమెయిల్ హార్డ్ కాపీ ని ఈమెయిల్: rusabotany2024@gmail.com పంపించాలని తెలిపారు. దరఖాస్తుదారులు తమ బయోడేటా తో పాటుగా బయోడేటాను బలపరిచే అన్ని డాక్యుమెంట్లను సెల్ఫ్ అటి స్టేట్ చేసి దరఖాస్తు చేయాలన్నారు.పూర్తి వివరాల కు డా. జే.రాముడు ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ రూసా ప్రాజెక్టు డిపార్ట్మెంట్ ఆఫ్ బోటనీ, డా.లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మైలవరం ఫోన్ నెంబర్: 9440945934 ను సంప్రదించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# ఏం.ఎల్.ఏ. చొరవతో రోడ్ల సమస్యలకు ప్రారంభమైన పరిష్కారం



**వీరులపాడు,జూలై 8 (వార్తాప్రభ) :** పరిపాలించే వారికి స్పందించే గుణం ఉంటే ఏ పని అయినా సులువుగా అయిపోతుంది... ఇందుకు నిదర్శనం పెద్దాపురం గ్రామం నుండి ఎర్రుపాలెం బోర్డర్ వరకు వున్న ఆర్ & బి రోడ్ 5 సం.గా గుంతలు పడి కనీసం నడిచే పరిస్థితి లేదు. రాష్ట్రం లో అయిదు సంవత్సరాల నుంచి జనాలు ఇబ్బంది పడుతూనే ఉన్నారు అయినా పాలకులు స్పందించిన పరిస్థితి. నేడు కూటమి ప్రభుత్వం ఏర్పడి నెల రోజులలోనే స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య దృష్టికి సమస్య చెప్పగానే వెంటనే స్పందించి మెటల్ మిక్స్ తో నేడు గుంతలు పూడ్చడం జరిగింది.వర్షాకాలం తర్వాత కొత్త రోడ్ కూడా వేద్దాం అని చెప్పడం తో గ్రామస్తులు సంతోషిస్తున్నారు..

# టెంట్ హౌస్ బహుకరణ

● హామీ నెరవేర్చిన ఎమ్మెల్యే కొలికి పూడి



**విస్సన్నపేట,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తాత కుంట్ల పేరాబత్తుల హరిజనవాడ ప్రజానీకా నికి ఎన్నికల ముందు టిడిపి అభ్యర్థి ప్రస్తుత తిరువూరు శాసనసభ్యులు కొలిక పూడి శ్రీనివాసరావు ఇచ్చిన హామీ మేరకు ఎన్ఆర్ఐ గిరి ల్యాండ్ లార్డ్ ఎన్టీ వెంకటేశ్వరరావులు టెంట్ హౌస్ సామాగ్రి బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ వివాహాది శుభకార్యాలకు పేదింటి కుటుంబాలకు కొంత ఖర్చు తగ్గించే లక్ష్యంగా ఈ టెంట్ హౌస్ ను బహూకరించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మట్ట వేణుగోపాలరావు ,సీనియర్ టిడిపి నాయకులు వీరమాచినేని కృష్ణ ప్రసాద్. ఆర్ బి ఎస్ జాతీయ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యేశ్వర రావు తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజా నవీన్ ఎన్టీఆర్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి నెక్కలపు శ్రీనివాసరావు( దాబా శ్రీను) గ్రామ పార్టీ అధ్యక్షులు ఎం రాజశేఖర్ మండల జనసేన అధ్యక్షుడు యాసిన్ జనసేన పట్టణ అధ్యక్షుడు నందమూరి వెంకటేశ్వరరావు అడపా శ్రీనివాసరావు నందమూరి తిరుమలరావు టిడిపి నాయకులు ధమలపాటి వెంకటేశ్వరరావు మురళి జాలి పత్తి సాంబశివరావు మంచిన నాగేశ్వరరావు దమాలపాటి సాంబశివరావు ఇండియన్ గ్యాస్ డీలర్ పులపాక శ్రీనివాసరావు ఎన్టీఆర్ జిల్లా తెలుగు యువత ఆర్గనైజింగ్ కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్ మురుగుల ప్రసాద్ అబ్బినేని మల్లి రంగారావు తిరువూరు నియోజవర్గ బిజెపి కన్వీనర్ పి రామచంద్రరావు శంకర్ జనసేన తాతకుంట్ల గ్రామ పార్టీ అధ్యక్షులు పరస సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ప్రారంభంలో మహిళలు మంగళహారతులతో ఆహ్వానించారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి



**విస్సన్నపేట,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో జననేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి ఉత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, ఎంపీపీ పిఎం వనజాక్షి రాజేష్ దంపతులు, మాజీ వైస్ ఎంపీపీ ఓలేటి దుర్గారావు, పట్టణ అధ్యక్షులు ఎన్ వి కుటుంబరావు, ఉప సర్పంచ్ మందపాటి సత్యనారాయణ రెడ్డి జిల్లా నాయకులు ప్రకాష్ ,ఎంపీటీసీ గద్దల మల్లయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు గొర్రె లాజర్ రైతు సంఘం మండల నాయకులు డి దామోదర్ రెడ్డి సాదుపాటి కోటేశ్వరరావు మసీదు కమిటీ అధ్యక్షులు బాజీ బాబా యూత్ నాయకులు ఆలీ కరీమా బాజి మాజీ వార్డ్ మెంబర్ నాంచారయ్య వార్డు మెంబర్ సీతారామయ్య మాజీ సర్పంచ్ పల్లె పా0లక్ష్మయ్య రెడ్డి నటరాజ్ కోట లక్ష్మణ పి సత్యనారాయణ పి సాంబశివరావు నిజం శ్రీను శీలం శ్రీను సతీష్ విక్రమ్ ముంగ జయరాజ్ కలి షా ఖల్నాయక్ అడ్డగట్ల శ్రీను చిన్నప్ప గోపిరాజు జైకర్ చిన్నబాబు కోట శ్రీను పాలంకి సీతా రెడ్డి రామవరపు దుర్గ గుర్రం వెంకటేశ్వరరావు రామవరపు శ్రీను రెడ్డి ముత్యాలరావు తదితరులు వైఎస్ఆర్ విగ్రహానికి పూలదండలు వేశారు అనంతరం కేకు కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వందమందికి పైగా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజశేఖరరెడ్డి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారు-బొర్రా కిరణ్

● మైలవరంలో వై యస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు



**మైలవరం,జూలై 8 (వార్తాప్రభ) :** దివంగత మహానేత కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు, పార్టీ కి ఎనలేని సేవలు అందించారని ఎన్టీఆర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొర్రా కిరణ్ అన్నారు.మైలవరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో అపర భగీరధుడు వైయస్.రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడకలు మైలవరం పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన బొర్రా కిరణ్ ఆ పార్టీ డీసీసీ ఉపాధ్యక్షులు శీలం రామకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు లు దోసపాటి గిరికుమార్, స్థానిక పార్టీ నాయకులతో కలసి మూడు బొమ్మల సెంటర్ లో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ వైయస్సార్ పేద, దళిత బడుగు బహీనవర్గాలకు ఆశాజ్యోతిగా వెలుగొందారని, ఆరోగ్య శ్రీ పథకం, మహిళలకు పావలా వడ్డీ రుణాలు, రైతులకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ వంటి పథకాలు ప్రవేశపెట్టి ప్రజల హృదయాలలో సజీవంగా నిలిచిపోయారని అన్నారు.కరుడు కట్టిన కాంగ్రెస్ నాయకుడుగా ఇందిరమ్మ కుటుంబానికి వీర విధేయుడు గా ఆంధ్రప్రదేశ్ ఆపద్బాంధవుడిగా, పేదల పాలిట పెన్నిధి గా , రైతుల పక్షపాతి గా ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలబడిన మహానేత మాజీ పిసిసి అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని బొర్రా కిరణ్ కొనియాడారు.నేడు వారి ప్రతి రూపంగా రాష్ట్ర పీసీసీ అధ్యక్షురాలు వైస్ షర్మిలారెడ్డి ఏదైతే ఆ రోజు వైయస్సార్ రాహుల్ గాంధీ ని ప్రధాని చేయటమే నా లక్ష్యం అని అన్నారో ఆ లక్ష్యాన్ని నెరవేర్చడం కోసం కష్ట కాలంలో వున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బాధ్యతలు భుజాన వేసుకున్నారని తెలిపారు. వైసయస్ షర్మిలారెడ్డి సారథ్యంలో ప్రజల పక్షాన వుంటూ,పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని బొర్రా కిరణ్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో అన్నవరపు దుర్గారావు,మశనం సుధాకర్, చల్లగుండ్ల ఆంజనేయులు, ముసలయ్య,అక్కల ప్రసాద్,చెరుకు ఆనందరావు, పోతురాజు థామస్ పాల్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# యల్.బి.ఆర్.సి.ఇ లో ఎన్.పి.టి.ఇ.యల్ ద్వారా ఆన్లైన్ కోర్సులు

● ప్రతిభ కనబరిచిన అధ్యాపకులు, విద్యార్థులు



**మైలవరం,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలి రెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో ఎన్.పి.టి.ఇ.యల్ ద్వారా ఆన్లైన్ కోర్సులు ప్రవేశపెట్టినట్లు ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు తెలిపారు.ఆయా కోర్సులలో ప్రతిభ చూపిన అధ్యాపకు లకు సోమవారం ధ్రువ పత్రములు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఐ.ఐ.టి లు ఐ.ఐ.యస్.సి కలసి యన్.పి.టి.ఇ.యల్ (NPTEL) సంస్థ ను ప్రారంభించడం జరిగిందనీ, దీని ద్వారా ఆన్ లైన్ లో అనేక కోర్సుల ను (MOOCs, Massive Open Online Course) ప్రవేశ పెట్టారని తెలియజేశారు.ఆన్ లైన్ ద్వారా పరీక్ష లు నిర్వహిస్తూ ఉత్తీర్ణులకు ధ్రువ పత్రా లు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ ధ్రువ పత్రములకు ఉద్యోగ సమయంలో ప్రాధాన్యత కల్పించడం తోపాటు దీని ద్వారా నాలెడ్జ్ మరియు నైపుణ్యతను వృద్ధి చేసుకొనవచ్చన్నారు.ఎన్.పి.టి.ఇ.యల్ సంస్థ తో లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల వారు అవగాహన ఒప్పందం ను కుదుర్చుకొని పరస్పరం మద్దతు ఇచ్చి వనరులను ఉపయోగించుకొని ఒకరి ద్వారా మరొకరు ఆయా కోర్సుల లో నైపుణ్యం ను పెంచుకోవడం జరుగుతుందని వెల్లడించారు. ఎన్.పి.టి.ఇ.యల్ (NPTEL) వారు 2024 ఏప్రిల్ 27, 28వ తేదీలలో పరీక్షలు నిర్వహించారనీ,ఈ పరీక్షలలో అధ్యాపకులు, విద్యార్థుల ప్రతిభా పాటవాలకు గాను యల్.బి.ఆర్.సి.ఇ ఎన్.పి.టి.ఇ.యల్ లోకల్ చాప్టర్ (LBRCE NPTEL Local Chapter) కు ఆల్ ఇండియాలో 20 –100 బ్యాండ్ లో AA గ్రేడ్ ను ఎన్.పి.టి.ఇ .యల్ వారు ఇచ్చారని తెలిపారు.వివిధ విభాగముల అధ్యాపకులు,విద్యార్థులు కలిసిమొత్తం 1099 మంది ఉత్తీర్ణులైయ్యారని, అందు లో 18 మంది టాపర్ లు గా, 10 మంది కి (ఎలైట్ ం గోల్డ్), 181 మందికి (ఎలైట్ ం సిల్వర్ ), 512 మంది కి (ఎలైట్), 396 మందికి ధ్రువ పత్రాలు పొందినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.ప్రతిభ చూపిన ఈ అధ్యాపకులను, విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి ,ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు,వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి డీన్స్ ,మరియు యల్.బి.ఆర్.సి.ఇ ఎన్.పి.టి.ఇ.యల్ లోకల్ చాప్టర్ స్పోక్ శ్రీ.జె.వి.పవన్ చంద్, ఈ.ఈ.ఈ, సీనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లు అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్ లో ఉన్న నాడు - నేడు పనులు పూర్తి చేయాలి

● పెండింగ్ లో ఉన్న టెక్స్ట్ బుక్స్ యూనిఫాం & షూస్ విడుదల చేయాలి

● జుజ్జూరు రెవిన్యూ తహసీల్దార్ కి వినతిపత్రం అందచేసిన ఎస్ఎఫ్ఐ నాయకులు..



**వీరులపాడు,జూలై 8 (వార్తాప్రభ) :** ప్రభుత్వ స్కూల్ లలో పెండింగ్ లో ఉన్న నాడు – నేడు అభివృద్ధి పనులతో పాటు పలు సమస్యలపై ఎస్.ఎఫ్. ఐ .నాయకులు జుజ్జవరం తాసిల్దార్ కు వినత పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్ లో ఉన్న నాడు – నేడు పనులను పూర్తి చేయాలని,టెక్స్ట్ బుక్స్ యూనిఫామ్ & షూస్ విడుదల చేయలని డిమాండ్ చేశారు. స్కూల్ ప్రారంభించి నెల రోజు అవుతుందని, ఇప్పటి వరకు పూర్తిస్థాయిలో టెక్స్ట్ బుక్స్ విద్యార్థులకు అందలేదన్నారు..విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి టెస్ట్ బుక్స్, యూనిఫామ్ అందజేయాలని,ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా పెండింగ్ లో ఉన్న విద్యా దీవెన,వసతి దీవెన,బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు.జీవో నెంబర్ 77ను రద్దుచేసి పీజీ విద్యార్థులకు విద్యా దీవెన వసతి దీవెన అమలు చేయాలన్నారు.ఎయిడెడ్ విద్యాసంస్థల్లో జీవో నెంబర్ 35ను రద్దుచేసి, వీరులపాడు మండలంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని అన్నారు.అల్లూరు జడ్పీహెచ్ స్కూల్లో ఇంటర్మీడియట్ బాలికలకు విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు ఇవ్వాలని, విద్యాశాఖ అధికారులను, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు షేక్ జాహిదా,ప్రేమ్ కుమార్,రాము,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై సకాలంలో స్పందించాలి - డిఆర్వో తిప్పే నాయక్



**కాకినాడ, జూలై 8 (వార్తాప్రభ) :** ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని కాకినాడ జిల్లా రెవెన్యూ అధికారి డాక్టర్ డి తిప్పే నాయక్ అధికారులను ఆదర్శించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం –పిజిఆర్ఎస్) కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి తిప్పే నాయక్, డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, సీపీవో పీ త్రినాథ్, జిల్లా గృహనిర్మాణ సంస్థ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, జిల్లా పరిషత్ సీఈవో ఏ శ్రీరామ చంద్రమూర్తి, డీపీవో కె భారతి సౌజన్య, డిజాస్టర్ మేనేజ్మెంట్ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్, ఎం లావణ్య తదితరులు ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు రెవిన్యూ, భూ తగాదాలు, పింఛన్ల వంటి అంశాలపై సుమారుగా 405 అర్జీలు అందజేశారు. ఈ అర్జీలను పరిష్కరించాల్సిందిగా వివిధ శాఖ అధికారులను డీఆర్వో తిప్పే నాయక్ ఆదేశించారు. ఈ సందర్భంగా తిప్పే నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కారాని అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజా వినతులు ఎప్పటికప్పుడు ఆన్ లైన్లో నమోదు చేసి, తీసుకున్న చర్యలను అప్డేట్ చేయాలని ఆయన సూచించారు. ప్రజా ఫిర్యాదు పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా అందిన అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి, సకాలంలో పరిష్కరించాలని డిఆర్వో అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంద్రపాలెంలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



**కాకినాడ రూరల్,జూలై 8 (వార్తాప్రభ) :** కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ ఇంద్రపాలెం గ్రామంలో ఏఎంసీ చైర్మన్ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు సమక్షంలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంద్రపాలెంలో మహానేత డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు పలువురికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల హాస్టల్ తరలించడాన్ని విరమించుకోవాలని-ఎస్ఎఫ్ఐ



**మైలవరం,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక బీసీ కళాశాల బాలికల వసతిగృహాన్ని తరలించడాన్ని విరమిం చుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి సిహెచ్. వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బీసీ కళాశాల బాలికల హాస్టల్ షిఫ్ట్ చేయడాన్ని విరమించుకోవాలని, హాస్టల్ లో విద్యార్థులను పట్టించుకో కుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)లో డి.ఆర్.ఓ ని కలిసి వెంకటేశ్వర రావు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడు తూ మైలవరం లోని బీసీ కళాశాల బాలికల హాస్టల్ ను షిఫ్ట్ చేస్తున్నామని, అడ్మిషన్స్ జరుగుతున్న సమయంలో హాస్టల్ ఓపెన్ చేయలేదని,దీంతో హాస్టల్ తెరవాలని విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ నాయకులు ఆందోళన చేసిన తర్వాత హాస్టల్ ఓపెన్ చేశారని అన్నారు.హాస్టల్లో జాయిన్ అయిన విద్యార్థులకు భోజనం గానీ ఇతర సదుపాయాలు ఏమి కల్పించకుండా వార్డెన్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యార్థులే బోజనాలు బయటనుంచి తెచ్చుకొని తింటున్నారని,పేద విద్యార్థు లు బయట నుంచి బోజనాలు తెచ్చుకు నే స్తోమతలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిర్లక్ష్యం గా ఉన్న వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఏ బి సి డబ్ల్యూ ఓ హరిబాబు హాస్టల్ ను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారనీ, హాస్టల్ ను మైలవరం లోనే కొనసాగిస్తా మని,హాస్టల్ వార్డెన్ పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన ట్లు వెంకటేశ్వరరావు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకులు సిహెచ్.సుధాకర్,మండల నాయకులు పి.సాయి, ఎం.దివ్య, ఎం.మైత్రి, హర్షిత, విద్యార్థినులు పాల్గొన్నారు.

# శివాలయ హుండీ ఆదాయం 2,02,560 రూపాయలు



**విస్సన్నపేట,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా పార్వతీ సమేత స్వామి వారి ఆలయంలో భక్తులు అందించిన కానుకలను హుండీ ఓపెన్ చేసి లెక్కించడం జరిగిందని ఆలయ ఈవో వై సీతారామయ్య మీడియా సమావేశంలో చెప్పారు.2, 02,560 రూపాయి ఆదాయం వచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మరుపురాని మహానేత స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి



**ఎమ్మిగనూరు,జూలై 8 (వార్తాప్రభ) :** ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ పార్లమెంటు సభ్యురాలు బుట్టా రేణుక ఆదేశాల మేరకు యువ నాయ కులు బుట్టా ప్రతుల్ ఆధ్వర్యంలో పట్టణంలో సోమప్ప సర్కిల్ నందు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల సమర్పించి నివాళు లర్పించారు. నియోజవర్గ వైసిపి నాయకులు,అభిమానులతో కలిసి వైఎస్ఆర్ సర్కిల్లో స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల సమర్పించి కేక్ కట్ చేసి ఘనంగా నివాళులర్పించారు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పాలు,బ్రెడ్స్ ,పండ్లు,పంపిణీ చేసిన యువ నాయకులు బుట్టా ప్రతుల్ అనంతరం బుట్టా ప్రతుల్ మాట్లాడుతూ తెలుగు నేలపై సంక్షే మ పునాదులు నిర్మించి ప్రజల గుండెల్లో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయినాడు డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వై రుద్ర గౌడ్, బిఆర్ బసిరెడ్డి, శివారెడ్డి గౌడ్, గద్దం నారాయణరెడ్డి,డాక్టర్ రఘు, కేశన్న, విరుపాక్షి రెడ్డి, నజీర్ అహ్మద్,సునీల్ కుమార్,బీమి రెడ్డి,నిఖి తదితరులు పాల్గొన్నారు.

# జీజీహెచ్ శానిటేషన్ వర్కర్స్ కి కాంట్రాక్టర్ ఒప్పందం అమలు చేయాలి

● సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధమవుతున్న కార్మికులు



**కాకినాడ, జూలై 8 (వార్తాప్రభ) :** కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి లో శానిటేషన్ వర్కర్స్ కి కాంట్రాక్టర్ ఒప్పందం ప్రకారం పేర్కొన్న అంశాలు అమలు చేయాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టాలని నిర్ణయించారు. సోమవారం ఉదయం సిహెచ్. విజయ్ కుమార్ అధ్యక్షతన శానిటేషన్ వర్కర్స్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో చేపట్టిన సమ్మె సమయంలో జరిగిన ఒప్పందం ప్రకారం కార్మికులకు నెలకు రూ.1100 అదనంగా చెల్లించాల్సి ఉందన్నారు. అయితే మార్చి, ఏప్రిల్, మే నెలల జీతాలు చెల్లించినప్పటికీ రూ.1100పెంపుదల సొమ్ము కార్మికులకు అందలేదన్నారు. అలాగే సబ్బులు, నూనె చెప్పులు, టవల్స్ వంటి సౌకర్యాలు అందిస్తామని ఉగాది నుండి వాయిదాలు వేస్తూ వస్తున్నారని తెలిపారు. రాబోయే శనివారం లోపు కాంట్రాక్టర్ ఒప్పందం అమలు చేయాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి మలక వెంకట రమణతో పాటు యూనియన్ నాయకులు జె. శేషు,ఆర్.రమేష్, ఎం. ఏసు, డి. దుర్గాప్రసాద్, ఎం. రవి,ఎస్. వాసు,బి. మంగతాయారు,సిహెచ్. పుష్ప తదితరులు పాల్గొన్నారు.

# భారతరత్న డా॥ బి.ఆర్. అంబేద్కర్ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము





**గుడివాడ,జూలై 8 (వార్తాప్రభ) :** జై భీమ్ ఎస్సీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి గంటసాల గ్రాండ్ నియర్ లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పదో తరగతి పరీక్షల్లో ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో ప్రతిభ చాటిన 46మంది పేద దళిత విద్యార్థులకు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, మాజీ డిజిపి డి.కనక రత్నం లు ప్రోత్సాహకాలు అందజేసారు. మాజీ ఐఎఫ్ఎస్ అధికారి కాకోల్లు భస్మాకర రావు ఆధ్వర్యంలో జరిగిన ప్రోత్సాహక బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో సొసైటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికల్లో గుడివాడ శాసనసభ్యుడు విజయం సాధించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాముకు సొసైటీ సభ్యులు అభినందన సత్కారం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ జై భీమ్ అన్న పేరు వింటేనే ఒళ్ళు పులకరిస్తుంది.. జై భీమ్ పేరుతో ఉన్న సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషకరం అన్నారు. ముఖ్యంగా జై భీమ్ సంస్థ వ్యవస్థాపకులు భస్మాకర రావు చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి నేను ఎంతో స్ఫూర్తి పొందాను అన్నారు. ఆడపిల్లలను అన్ని రంగాల్లో ప్రోత్సహించేలా.. సీఎం చంద్రబాబు అనేక కార్యక్రమాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో దళిత వర్గాల విద్యాభివృద్ధికి చేయూతనిచ్చే పథకాలను ఎన్డీఏ ప్రభుత్వం తిరిగి ప్రవేశపెడుతుందన్నారు. గుడివాడలో విద్యావంతులకు ఉపాధి కల్పించేలా.. కొత్త సంస్థలు రానున్నాయని తెలిపారు. ప్రధానంగా ఐ లవ్ గుడివాడ నినాదంతో.. క్లీన్ అండ్ గ్రీన్ గుడివాడలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పామర్రు మాజీ ఎమ్మెల్యే కైలె అనిల్ కుమార్, తాసిల్దార్ రాజ్యలక్ష్మి, సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సుదేష్ బాబు, సొసైటీ అధ్యక్షుడు కోడూరు కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి ఉప్పులేటి రారాజు, కోశాధికారి సింగవరపు మల్లికార్జునరావు, దారం ఉపేంద్ర, జై భీమ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు మరియు పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

**మంద కృష్ణ మాదిగ మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలి :** బడుగు బలహీన వర్గాల ప్రజా నాయకుడు దివ్యాంగుల బ్రతుకుల్లో వెలుగులు నింపడానికి పోరాటం చేసిన వ్యక్తి గౌరవ శ్రీ మంద కృష్ణ మాదిగ కి పుట్టినరోజు శుభాకాంక్షలు దివ్యాంగుల తరఫున తెలియ జేస్తున్నాము. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మంద కృష్ణ మాదిగ కి భగవంతుని యొక్క ఆశీస్సులు ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర అధికార ప్రతినిధి మజ్జాడ నాగరాజు గారు ఒక ప్రకటనలో తెలిపారు.

# 2024 -25 రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం..

- రోటరీ క్లబ్ 67వ అధ్యక్షుడిగా ఎన్నిక కాబడిన టి.ఎన్.రాజశేఖర్‌ను అభినందిస్తూ.. వారి సారధ్యంలో గుడివాడ రోటరీ క్లబ్ స్థాయిని పతాక స్థితిలో ఉంచాలని ఆకాంక్షించిన రోటేరియన్ ప్రముఖులు..

**గుడివాడ,జూలై 8 (వార్తాప్రభ) :**ఆదివారం స్థానిక రాజేంద్రనగర్ లోని జి.వి.పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్లో గుడివాడ రోటరీ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రోటరీ 3020 జిల్లా అసిస్టెంట్ గవర్నర్ ఎ.జ్యోతి మరియు ఇన్స్టలేషన్ ఆఫీసర్ గా గుడివాడ రోటరీ క్లబ్ కౌన్సిలర్ జి.బాబు శ్రీకర్ లు పాల్గొన్నారు. 2024-25 సేవా సంవత్సరానికి అధ్యక్షుడిగా టి.ఎన్.రాజశేఖర్, కార్యదర్శిగా జి.కిరణ్ బాబు, కోశాధికారిగా నరహరిశెట్టి ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ కార్యదర్శిగా జి.నరేష్, ఉపాధ్యక్షుడుగా వై.సుహాస్ లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు టి.ఎన్.రాజశేఖర్ మాట్లాడుతూ 2024-25 సేవా సంవత్సరం జులై 1వ తేదీ నుంచి ప్రారంభించబడిందని, ఇప్పటికే రక్తదాన శిబిరంతో సేవా సంవత్సరాన్ని మొదలుపెట్టామని, వచ్చేవారం వివిధ పాఠశాలల్లో పుస్తకాల పంపిణీతో కొనసాగుతుందని తెలియజేశారు. క్లబ్ కౌన్సిలర్ జి.బాబు శ్రీకర్ మాట్లాడుతూ గుడివాడ రోటరీ క్లబ్ 67వ అధ్యక్షుడిగా ఎన్నిక కాబడిన టి.ఎన్.రాజశేఖర్ ను అభినందించి వారి సారధ్యంలో గుడివాడ రోటరీ క్లబ్ మంచి మంచి కార్యక్రమాలను చేయాలని ఆకాంక్షించారు. ముఖ్యఅతిథి మరియు అసిస్టెంట్ గవర్నర్ ఎ.జ్యోతి మాట్లాడుతూ గుడివాడ రోటరీ క్లబ్ ఈ చుట్టుపక్కల క్లబ్బులన్నిటిలోనూ చాలా ఉన్నతమైన స్థాయిని కలిగినదని, మునుముందు మరిన్ని ఉన్నత సేవా కార్యక్రమాలతో క్లబ్ స్థాయిని పతాక స్థితిలో ఉంచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ రొటేరియన్స్, పాస్ట్ ప్రెసిడెంట్స్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత వైయస్సార్..

- గుడివాడ వైయస్సార్ సీ.పీ. నాయకుల ఆధ్వర్యంలో.. ఘనంగా మహానేత వైయస్సార్ జయంతి వేడుకలు..



**గుడివాడ,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక 35వ వార్డులో మాజీ సీఎం స్వర్గీయ వైఎస్ఆర్ 75 వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంతరావు, జిల్లా అధికార ప్రతినిధి ఎం.వి. నారాయణ రెడ్డి తదితర నాయకులు పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోహార్ వైయస్సార్ నినాదాలు చేసిన నాయకులు జయంతి కేక్ ను కట్ చేశారు. సీఎంగా ప్రజల శ్రేయస్సుకు వైయస్సార్ చేసిన సేవలను పార్టీ నాయకుడు స్మరించుకున్నారు. పాలనకు కొత్త అర్థం చెప్పేలా.. సీఎంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసిన కార్యక్రమాల ద్వారా నేటికీ ప్రజలకు నేను జరుగుతుందని నాయకులు అన్నారు. జయంతి కార్యక్రమాల్లో వైయస్సార్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర నాయకులు తులిమిల్లి యషయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేమల్లి నీలాకాంత్, పార్టీ నాయకులు కొంకితల ఆంజనేయ ప్రసాద్, వెంపల అప్పారావు, జూ॥ జమదగ్ని, అల్లం రామ్మోహనరావు, చిన నారాయణ, రజాక్ భాష, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ బాజీ, విష్ణు, ఏలేటి విలియం జోషి, కారే శ్రీనివాస్, కంచర్ల జగన్, పలువురు పార్టీ శ్రేణులు, వివిధ విభాగాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బల్లిపర్రు పాలకేంద్రం అధ్యక్షునిగా సమ్మెట శివాజీ

**పెడన,జూలై 8 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా పెడన మండలం బల్లిపర్రు పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం అధ్యక్షునిగా గ్రామానికి చెందిన సమ్మెట శివాజీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టిడిపిలో చురుకైన నాయకునిగా శివాజీ కొనసాగుతున్నారు. గుడ్లవల్లేరు మిల్క్ చిల్లింగ్ సెంటర్ పరిధిలో ఈ సొసైటీ కొనసాగుతుంది. ఇలా ఉండగా చిల్లింగ్ సెంటర్ పరిధిలో మరో పది మంది ఆయా గ్రామాల మిల్క్ సొసైటీలకు అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. వీరంతా సోమవారం నాడు జిల్లా చైర్మన్ చలసాని ఆంజనేయులు జిల్లా డైరెక్టర్ అర్జా వెంకట నగేష్ లను మర్యాదపూర్వకంగా గుడ్లవల్లేరులో కలిసారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులను చలసాని అర్జా లు అభినందించారు. సంఘాల అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు



# మహానేత వైయస్సార్ కు ఘన నివాళులు



**కృత్తివెన్ను,జూలై 8 (వార్తాప్రభ) :** కృత్తివెన్ను దివంగత నేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి ని పురస్కరించుకొని కృత్తివెన్ను మండలానికి చెందిన మునిపెడ గ్రామంలోమాజీ ఆర్టీసీ రిజనల్ చైర్మెన్ పిన్నెంటి మహేష్ స్వగృహం నందు అట్టహాసంగా వైయస్సార్ జయంతి వేడుకలు నిర్వహించరు . పిన్నెంటి ఇంటి ఆవరణలో వైయస్సార్ విగ్రహానికి కృత్తివెన్ను ఎంపీపీ కూనసాని గరుడ ప్రసాద్, జడ్పిటిసి మైలా రత్నకుమారి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కొల్లాటి గంగాధర్, వైసీపీ కన్వీనర్ వైదాని వెంకట్రాజు, మాజీ ఏపీఎస్ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పిన్నెంటి మహేష్,మునిపెడ సర్పంచ్ పిన్నెంటి సతీష్, మహిళ కన్వీనర్ జన్యావుల ఝాన్సీ, భూపతి, బొర్రా వీరస్వామి, ఆకన సాయి తదితర ప్రముఖులు పూలమాలలు వేసి వైయస్సార్ కు ఘన నివాళులు అర్పించారు. వైయస్సార్ నిజమైన జననేత అని, ప్రజల మన్ననలను పొందిన, ప్రజల హృదయాలను గెలిచిన నేత అనీ, సంక్షేమ అభివృద్ధి అనగానే మొట్టమొదట గుర్తుకొచ్చే నేత వైయస్సార్ అని సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడంలో, వాటిని అమలు పరచడంలో ఆయనకు ఆయనే సాటి అని కార్యక్రమంలో పాల్గొన్న అనేకమంది వక్తలు వైఎస్ఆర్ చేసిన ప్రజోపయోగ కార్యక్రమాలను ఒక్కొక్కటిగా గుర్తు చేసి, వైయస్సార్ ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ప్రముఖులతోపాటు, పలు గ్రామాల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు మునిపెడ గ్రామస్తులు పాల్గొన్నారు.

# డా॥ రావూరి భరద్వాజ పేరిట "వసుధ"కు విశిష్ట కవి సత్కారం



**గుడివాడ,జూలై 8 (వార్తాప్రభ) :** ప్రముఖ కవి, రచయిత, జ్ఞానపీఠ్ పురస్కార గ్రహీత కళాప్రపూర్ణ డా॥ రావూరి భరద్వాజ 97 వ జయంతి సందర్భంగా గుడివాడ కి చెందిన ప్రముఖ కవి వసుధ బసవేశ్వర రావు ను రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సేవా సంఘం విశిష్ట కవిగా సత్కరించింది.. ఆదివారం రాత్రి విజయవాడ గొల్లపూడి లోని దేవాదాయ శాఖ కార్యాలయ ఆడిటోరియం లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసింది. ఐఏఎస్ అధికారి శ్రీరాము సత్యనారాయణ, భరద్వాజ కుమారుడు రావూరి వెంకట కోటేశ్వరరావు, సేవా సంఘ గౌరవ అధ్యక్షులు భవిరి శంకర్ నాథ్, వ్యవస్థాపక అధ్యక్షుడు భవిరి రవి, ప్రధాన కార్యదర్శి కోసూరు రాజ శేఖర్, కోశాధికారి గురుబ్రహ్మాచారి ఈ సత్కారం కార్యక్రమాన్ని నిర్వహించారు. నాలుగు దశాబ్దాల వసుధ సాహితీ సేవలను వక్తలు ఈ సందర్భంగా కొనియాడారు. తనకు జరిగిన సత్కారానికి కృతజ్ఞతలు తెలుపుతూ, చాలా ఏళ్ల క్రితం రావూరి భరద్వాజ గారిని కలిసి ఆయనతో ఒక రోజంతా గడిపోయిన నాటి మధురానుభూతులను పంచుకున్నారు.. సభలో భరద్వాజ గారి స్మారక పురస్కార గ్రహీత రామోజు శ్రీధర్ రావు, సేవా సంఘ సభ్యులు, కృష్ణా ఎన్టీఆర్ జిల్లాలకు చెందిన కవులు, రచయితలు విశిష్ట సత్కార గ్రహీతలు డా॥ ఓలేటి ఉమా సరస్వతి, రేపాక రఘునందన్, విశ్రాంత డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.వి.జి.ఆంజనేయులు, జిల్లా విశ్వ బ్రాహ్మణ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు చింతలూరి సత్యనారాయణ, కృష్ణ కిషోర్ పలువురు విశ్వబ్రాహ్మణ సంఘీయులు పాల్గొన్నారు.

# 'కల్కి' వసూళ్లన్నీ అబద్ధాలే?

**వార్తాప్రభ సినిమా..**




వైజయంతి మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మించిన 'కల్కి' చిత్రం సంచలన కలెక్షన్లు రాబడుతూ విజయపథంలో దూసుకుపోతోంది. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా దాదాపు రూ.600 కోట్ల బడ్జెట్ తో దీన్ని తెరకెక్కించారు. ప్రస్తుతానికి ఈ సినిమా రూ.800 కోట్ల వసూళ్లు రాబట్టింది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దీపికా పదుకొనే లాంటి భారీ తారాగణం కూడా 'కల్కి'లో భాగమైంది. పురాణాలకు సైన్స్ ఫిక్షన్ ముడిపెడుతూ దర్శకుడు సినిమాను తెరకెక్కించిన విధానం అందరినీ ఆకట్టుకుంది. అనుకున్న స్థాయిలో రావడంలేదా? వాస్తవానికి ఈరోజుల్లో ఏ చిత్ర నిర్మాతైనా తమ సినిమాల ఒరిజినల్ కలెక్షన్లను వెల్లడిస్తున్నారా? లేదంటే ఫేక్ కలెక్షన్లు చెబుతున్నారా? అంటూ అగ్ర కథానాయకుడి సినిమా విడుదలైన ప్రతిసారీ ఫిల్మ్ నగర్ లో చర్చ జరుగుతుంటుంది. తాజాగా 'కల్కి' సినిమాకు సంబంధించి కూడా ఇటువంటి చర్చే జరుగుతుండటం గమనార్హం. బాహుబలి, ఆర్ఆర్ఆర్, సలార్ రికార్డులను బద్దలుకొట్టి కొత్త రికార్డుల దిశగా సాగుతుందని డార్లింగ్ అభిమానులు అంచనాలు వేసుకోగా అందుకు విరుద్ధంగా జరుగుతోంది. 'కల్కి' సినిమా కలెక్షన్లకు సంబంధించి లోగుట్టుగా ఏం జరుగుతోంది? అనే విషయం మాత్రం ఎవరికీ తెలియడంలేదని సినీ విశ్లేషకులు అంటున్నారు. విడుదలైన మొదటిరోజుతో పోలిస్తే 11వ రోజుకు వచ్చేసరికి బాగా తగ్గాయి. వసూళ్లు తగ్గడం అనేది సహజమే అయినప్పటికీ అనుకున్న స్థాయిలో కలెక్షన్లు రావడంలేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది? బయటకు చెప్పని నిర్మాణ సంస్థ కలెక్షన్లు ఇలాగే వస్తే రూ.1500 కోట్లు, రూ.2వేల కోట్లు రాబట్టడం కష్టమని అర్థమవుతోంది. దీంతో 'కల్కి' నిర్మాతలు చాకచక్యంగా వ్యవహరించి దర్శకుడు నాగ్ అశ్విన్ తో మీడియా సమావేశం ఏర్పాటు చేయించారు. 'కల్కి' సినిమాకు సంబంధించిన ప్రశ్నలు, సమాధానాలతో ఇది జరిగింది. దీంతో ఇది చూసిన సినీ ప్రియుల్లో సహజంగానే కల్కిపై ఆసక్తి కలుగుతోంది. శని, ఆదివారాల్లో మళ్లీ కలెక్షన్లు పెరుగుతాయని భావిస్తున్నారు. సోమవారంరోజు సినిమా కలెక్షన్లు డల్ అవకూడదనే ఉద్దేశంతో నిర్మాతలున్నాయి. రూ.1500 కోట్లు సాధించడానికి ఇంకా రూ.700 కోట్ల దూరంలో 'కల్కి' ఉంది. అంత బడ్జెట్ ను అందుకోవడం అసాధ్యమే అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. నిర్మాణ సంస్థ మాత్రం ఏ విషయాన్ని బయటకు చెప్పడంలేదు.

# హాలీవుడ్‌లో విషాదం..టైటానిక్, అవతార్ చిత్రాల నిర్మాత మృతి..



హాలీవుడ్ చిత్ర పరిశ్రమలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ప్రముఖ హాలీవుడ్ నిర్మాత, 'టైటానిక్', 'అవతార్ మూవీల ప్రొడ్యూసర్ జాన్ లాండౌ (63) కన్నుమూశారు. గత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన లాస్ ఏంజిల్స్‌లో ఈ నెల 5వ తేదిన మృతి చెందినట్లు ఆయన కుటుంబసభ్యులు తెలిపారు. ఈ విషయాన్ని వారే స్వయంగా సోషల్‌మీడియా వేదికగా వెల్లడించారు. జోన్ లండౌ 16 నెలల పాటు క్యాన్సర్‌తో పోరాటం చేసి, చివరికి మృతిచెందారు. అయితే, ఈ విషాదకరమైన వార్త కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న సినీ ప్రముఖులు, ఆయన అభిమానులు జాన్ లాండౌకు సంతాపం తెలియజేశారు. ఇక జోన్ లండౌ మృతిపట్ల హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరాన్, సామ్ వర్తింగ్స్టన్ వారితో పాటు తదితరులు సంతాపం ప్రకటించారు. జాన్ లాండౌ1980లో ప్రొడక్షన్ మేనేజర్?గా హాలీవుడ్ తన కెరీర్ ప్రారంభించారు. ఆయన నిర్మించిన చిత్రాలలో టైటానిక్ ఆస్కార్‌ను సొంతం చేసుకుంది. ఈ సినిమాతో ఆయనకు ఒక ప్రత్యేక గుర్తింపు కూడా లభించింది. టైటానికి చిత్రాన్ని జాన్ లాండౌ 1997లో నిర్మించారు. ఈ సినిమా కోసం అప్పట్లోనే ఆయన 200 మిలియన్ల ఖర్చుపెట్టారట. అయితే, ఈ చిత్రం ఆ సమయంలోనే రికార్డుల వర్షం కురిపించింది. సూమారు రూ.500 కోట్లకు పైగా కలెక్షన్లు వచ్చాయి. టైటానికి చిత్రానికి 11 ఆస్కార్ అవార్డులు కూడా వచ్చాయి. టైటానిక్ సినిమా అత్యధిక ఆస్కార్ అవార్డులు అందుకున్న చిత్రాలలో రెండో స్థానంలో నిలవడం విశేషం. అవతార్ సిరీస్‌లు.. టైటానిక్ చిత్రంతో పాటు మరికొన్ని సినిమాలను కూడా ఆయన నిర్మించారు. అందులో అవతార్ చిత్రం గురించి చెప్పుకోవాల్సిందే. అవతార్ సినిమా 2009లో విడుదలై భారీ విజయాన్ని అందుకుంది. అంతేకాదు, ఈ చిత్రం సుమారు రూ.24 వేల కోట్ల వసూళ్లను రాబట్టింది. ప్రపంచంలోనే అత్యధిక కలెక్షన్లు సాధించిన సినిమాగా అవతార్ నిలిచింది. అవతార్ సిరీస్‌లోని మరో రెండుభాగాలను కూడా జాన్ లాండౌనే నిర్మించారు. ఇందులో 3వ భాగం 2026లో, 4వ భాగం 2030లో విడుదల కానున్నాయి.

# దీక్ష, దక్షతకు.. సీఎం చంద్రబాబు ముందుచూపుకు నిదర్శనం పట్టిసీమ

- గోదావరి, కృష్ణా నదుల పవిత్ర సంగమం వద్ద.. ● గోదావరి జలాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.



**గుడివాడ,జూలై 8 (వార్తాప్రభ) :** సోమవారం ఇబ్రహీంపట్నం గోదావరి, కృష్ణా నదుల పవిత్ర సంగమం వద్ద గోదావరి జలాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము.. ముందుగా నదీ జలాల అనుసంధాన ప్రాంతంలో దేవతామూర్తుల చిత్రపటాలకు పూజా కార్యక్రమాలు నిర్వహించిన జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, మాజీ మంత్రి దేవినేని ఉమ, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము లు. అనంతరం మేళతాళాల ఊరేగింపుతో.. గోదావరి జలాలు కృష్ణా నదిలో కలుస్తున్న పవిత్ర సంగమం వద్దకు చేరుకున్న నాయకులు. మంత్రి రామానాయుడు, ఎంపీ కేశినేని చిన్ని, మాజీ మంత్రి ఉమాతో కలిసి గోదావరి జలాలకు హారతులిచ్చి.. పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎమ్మెల్యే రాము. నదీ జలాలను శిరస్సుపై చల్లుకున్న నాయకులు. పూజా కార్యక్రమాల అనంతరం మీడియా సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

**రైతన్నలకు సాగునీరు అందించే పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టం: ఎమ్మెల్యే రాము**

నదుల అనుసంధానం ద్వారా కరవు నిర్మూలించవచ్చని కెయల్ రావు చెప్పారని, దానిని అమలు చేసి రైతులకు నీరు ఇచ్చిన గొప్ప నేత చంద్రబాబు. వృధా అవుతున్న గోదావరి నీరుని కృష్ణాడెల్టా కు, మళ్లించడంతో ఇక్కడి రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పట్టిసీమ కాదు ఒట్టిసీమ అన్న జగన్ రాజకీయాలకు అనర్హుడు.. కనీసం అవగాహన లేకుండా ప్రాజెక్టులను పూర్తిగా నాశనం చేశారని విమర్శించారు. పట్టిసీమ లేకపోతే అసలు కృష్ణా డెల్టా పరిస్థితి ఏమిటో అందరూ ఆలోచన చేయాలి. పోలవరం పూర్తి అయ్యే వరకు పట్టిసీమ డెల్టాని కాపాడుతుంది, మరో మూడు రోజుల తరువాత సాగు, తాగు నీరు కింద ప్రాంతాలకు విడుదలవుతుందన్నారు.

# ఏపీ హైకోర్టులో కొడాలి నానికి ఊరట

- గుడివాడలో వాలంటీర్ల ఫిర్యాదు మేరకు కొడాలి నానితో పాటు ఆయన సన్నిహితులపై కూడా..



**గుడివాడ,జూలై 8 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి కొడాలి నానికి హైకోర్టులో ఊరట దక్కింది. వాలంటీర్ల ఫిర్యాదుతో కృష్ణా జిల్లా గుడివాడలో నానిపై గతంలో కేసు నమోదైన విషయం తెలిసిందే. తనను అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ హైకోర్టులో కొడాలి నాని పిటిషన్ దాఖలు చేశారు. దీంతో కొడాలి నానిని అరెస్ట్ చేయవద్దని ఇవాళ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు అదేశాలు ప్రకారం 41ఏ నోటీసులు ఇవ్వాలని పోలీసులను అదేశించింది. గుడివాడలో వాలంటీర్ల ఫిర్యాదు మేరకు కొడాలి నానితో పాటు ఆయన సన్నిహితులపై కూడా కేసులు నమోదయ్యాయి. వైఎస్సార్ సీపీ నేతలు దుక్కిపాటి శశిభూషణ్, గొర్ల శ్రీనుపై కేసులు నమోదు చేసినట్లు అప్పట్లో పోలీసులు తెలిపారు. కాగా, తమను బెదిరించి రాజీనామా చేయించారంటూ మాజీ వాలంటీర్లు అప్పట్లో పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. వారి ఫిర్యాదు మేరకు కొడాలి నానిపై పలు సెక్షన్ల కింద గుడివాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ముందు వాలంటీర్లపై ఈసీ ఆంక్షలు విధించడంతో కొందరు వాలంటీర్లు రాజీనామాలు చేశారు. పలు ప్రాంతాల్లో బలవంతంగా రాజీనామాలు చేయించారని ఆరోపణలు వచ్చాయి.



కాపు సేవా సమితి, గుడివాడ అధ్యక్షులుగా నరహరశెట్టి ప్రసాదు, కార్యదర్శిగా ఆత్మూరి మల్లేశ్వరరావు లు ఏకగ్రీవంగా ఎన్నికయిన నేపథ్యంలో.. గుడివాడ ఐదో వార్డు వైఎస్సార్ సీ.పీ. అధ్యక్షుడు వెంపల అప్పారావు శుభాకాంక్షలు తెలియజేసినారు. రాబోవు రోజులలో ఇంకా ఉన్నత పదవులు అలంకరించాలని, కాపు తెలగా, బలిజ, ఒంటరి కులాలకు చదువుతున్న నిరుపేదల విద్యార్థులకు ఆర్థిక సాయం అందించి, సంఘం నకు ఉన్నత సేవలందించి మంచి పేరు తేవాలనీ ఈ సందర్భంగా వెంపల అప్పారావు ఆకాంక్షించారు.

–గుడివాడ,జూలై 8 (వార్తాప్రభ) :

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188

# వృద్ధులకు అండగా ఉందాం - డా. చప్పిడి




**కాకినాడ, జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కాకినాడ జిల్లా అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ స్వాతి హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు పెంకే గోవిందరాజు అధ్యక్షతన తూరంగి గ్రామం జనావళి వృద్ధాశ్రమంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ట్ గవర్నర్ అలై వనం శ్రీనివాసరావు విశిష్ట అతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ మెంబర్షిప్ చైర్మన్ అలై డా.చప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనాధలకు వృద్ధులకు అండగా ఉండాలని ముఖ్యంగా వృద్ధాశ్రమాల్లో ఉంటూ జీవితపు చివరి రోజుల్లో ఎవరి అండ లేకుండా కష్టాలు పడుతూ నా అనేవారు ఎవరు లేక జీవితం వెల్లబుచ్చుతున్న వృద్ధులకు అండగా ఉండాలని అన్నారు. ఆశ్రమంలో గల వృద్ధురాలు కాలుజారి కింద పడిపోగా ఆమె తలకు దెబ్బ తగలడంతో ప్రథమ చికిత్స చేసి కుట్లు వేయడం జరిగింది అలాగే ఆశ్రమంలో వృద్ధులకు మధుమేహం రక్తపోటు పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను నెలకి సరిపడా ఉచితంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అలై మద్దా వికాష్, ఆర్ సి అలై దుర్గా సుభద్ర, అలై వనం ఉపేంద్రనాథ్, మేము సైతం మీకోసం క్లబ్ అధ్యక్షులు గణేష్, డి .సి ఎస్.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వీరవల్లి గ్రామంలో వైయస్సార్ జయంతి వేడుకలు

**హనుమాన్ జంక్షన్,జులై 8(వార్తాప్రభ)** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి 75 వ జన్మదినోత్సవం వీరవల్లి గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.



ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కన్వీనర్ గూడవల్లి రత్న సుధాకర్, వైఎస్ఆర్సిపి జిల్లా మాజీ కార్యదర్శి కోడేబోయిన బాబి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షురాలు అల్లాడితెరిసా, గండి చిన్నారావు, బొద్దు శ్రీధర్, నందమూరి గోపాలరావు, మోర్లా ఆంజనేయులు, మావులూరి యోహాను, గండి వెంకటేశ్వరరావు, నందమూరి చంద్రయ్య, మరియన్న, గోళ్ళ శ్రీమన్నారాయణ, రాయి ప్రభ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బాపులపాడు గ్రామంలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు.



**హనుమాన్ జంక్షన్,జులై 8(వార్తాప్రభ)** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా బాపులపాడు గ్రామంలోని బాపులపాడు మండల వైసీపీ అధ్యక్షుడు నక్కా గాంధీ ఆధ్వర్యంలో దయాల ఆశీర్వాదం స్థలంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కంటింగ్ చేసి జోహార్ వైయస్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, ఎంపీపీ యరగొర్ల నగేష్, జడ్పిటిసీ కోమరవల్లి గంగా భవాని, మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షుడు దయాల విజయ్ నాయుడు, కృష్ణా జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కోమరవల్లి కిరణ్ మూర్తి, వైసీపీ నాయకులు నన్నపనేని చలపతిరావు, పడకల వీరరాజు, మరీదు రాంబాబు, మాయరా వెంకటేశ్వరరావు, పండు నాగార్జున, వెలగపల్లి ప్రదీప్, కొత్తూరు సాగర్, చిన్నం కోటి, తోకల నాగరాజు కిన్ను మద్దలు, మగ్బుల్, జోరిగే స్వామి, కట్ట వాసు, పంజగల నాగరాజు, యరగొర్ల వెంకటరామయ్య, యరగొర్ల తిమోతి, కార్టూరు రవి, ఆకుల రాము, కోట ప్రకాష్, పల్లపోతు నాగరాజు, పల్నాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు

### బాలాజీ నగర్ లో అయ్యప్ప స్వామి ఆలయం 9వ వార్షికోత్సవం సందర్భంగా పూజ మరియు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న...

# మేయర్ శాంతి కోటేష్ గౌడ్, - డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,

**జవహర్ నగర్,జులై,8:(వార్తా ప్రభ)**జవహర్ నగర్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో సోమవారం బాలాజీ నగర్,అయ్యప్ప స్వామి దేవాలయంలో 9వ వార్షికోత్సవం సందర్భంగా అంగారంగా వైభవంగా గణపతి హెూమం, అభిషేకం, కలుష పూజ, మహాపడి పూజ, మరియు అన్నాధానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేయర్ శాంతికోటేష్ గౌడ్,డిప్యూటీ మేయర్ మరియు ఆలయ చైర్మన్ రెడ్డిశెట్టి శ్రీనివాస్ గుప్తా, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



అనంతరం అన్నదాన కార్యక్రమం భక్తులకు వారి చేతుల మీదుగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్,కార్పొరేటర్లు పాల్గొన్నారు,జమలుపూర్ నవీన్ కుమార్, (ఆలయ ప్రధాన కార్యదర్శి ), మరియు ఆలయ కమిటీ సభ్యులు, కోట్లచెన్నారెడ్డి, సంతోష్ గౌడ్, గుండా భిక్షపతి,నరేష్, సుధాకర్ గౌడ్, శ్రీమాన్ నారాయణ,దేవేందర్ రెడ్డి, శ్రీనాథ్, ఆర్ఎస్. మహేష్,కిరణ్, సిద్దేశ్వర్,పాండురంగం,పూజారిరాజు, పండు, బాలరాజ్, రాజశేఖర్, రాజు, నర్సింహా మరియు పెద్ద సంఖ్య లొ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీల సమస్యలు పరిష్కరించాలి

## మంత్రి బాలవీరాంజనేయ స్వామికి ఆంధ్ర ప్రదేశ్ ఎడ్యుకేషన్ సెక్రటరీస్ అసోసియేషన్ విజ్ఞప్తి



**వెలగపూడి జూలై 08(వార్తా ప్రభ ప్రతినిధి):**–కొత్తగా ఏర్పడిన ప్రభుత్వంకు ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకి ఆంధ్ర ప్రదేశ్ ఎడ్యుకేషన్ సెక్రటరీ అసోసి యేషన్ రాష్ట్ర అధ్యక్షులు కే సురేష్ కుమార్ తెలియచేశారు. ఈ సందర్భంగాగ్రామ వార్డు సచివాలయశాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని మర్యాద పూర్వకంగా కలిసి వార్డ్ ఎడ్యుకేషన్ సెక్రటరీ లు ఎదుర్కొంటున్న సమస్యల ను వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. ప్రత్యేకించి కంప్యూటర్ పరిజ్ఞానంతో పాటు కంప్యూటర్ అధ్యాపకులుగా అనుభవం ఉన్న వారిని కంప్యూటర్ పరిజ్ఞానం అవస రం ఉన్న శాఖలలో జూనియర్ అసిస్టెంట్ గా కానీ విద్యాశాఖ డిపార్ట్మెంట్లో కంప్యూటర్ అధ్యా పకులుగా కానీ నియామకాలు చేసే విధంగా పరిశీలించాలని మంత్రి ని కోరడం జరిగింది. వార్డు విద్య కార్యదర్శులకు లైన్ డిపార్ట్మెంట్ క్రియేట్ చేయమనిప్రధానంగా కంప్యూటర్ సైన్స్ లో ఉన్నత చదువులు చదువు కున్న వారియొక్క సాంకేతిక పరిజ్ఞానం గుర్తించి అనుభవం ఉన్న వారిని విద్యాశాఖకు కానీ సాంకేతిక పరిజ్ఞానం అవసరం ఉన్న ఇతర శాఖలకు అను సంధానిస్తూ పదోన్నతిని కల్పించమని కోరినట్లు తెలిపారు. తమకు ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ ఎడ్యుకేషన్ సెక్రటరీ అసోసియేషన్ (ర.09/2023) రాష్ట్ర అధ్యక్షులు కే సురేష్ కుమార్ ఆ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మన్నె రాజశేఖర్, రవి కుమార్ మరియు రమేష్, బెబి దుర్గ, ఇషాక్ లు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

# హస్త కళలకు పూర్వ వైభవం తెస్తాం

## – అంతర్జాతీయ మార్కెటింగ్ పెంచేందుకు ప్రయత్నిస్తాం

## – రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**ఇబ్రహీంపట్నం, జూలై 8 (వార్తా ప్రభ ప్రతినిధి):**– హస్త కళాకారులకు అండగా ఉండి కళలకు పూర్వవైభవం తెచ్చేలా కృషి చేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, ఆర్థికంగా బలహీన వర్గాల సంక్షేమ శాఖ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. కొండపల్లి పట్టణం బొమ్మల కాలనీలో మంత్రి సోమవారం పర్యటించారు. హస్త కళాకారుల బొమ్మల తయారీ విధానం, ఇబ్బందులు, మార్కెటింగ్ సౌకర్యం గురించి అడిగి ప్రతి ఇంటికి వెళ్లి కళాకారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా హస్త కళాకారుల భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. కొండపల్లి బొమ్మలకు అంతర్జాతీయ మార్కెటింగ్ పెంచేందుకు ప్రయత్నిస్తామన్నారు. మహిళలు హస్తకళాకారుల్లో భాగస్వామ్యం అయినందుకు ఆనందంగా ఉందన్నారు. కళాకారుల సమస్యలు తెలుసుకున్నానని, శిక్షణ ఐదు నెలలు సరిపోదని, సంవత్సరాని పెంచాలని కోరిన విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటామన్నారు. నేటికీ కళలు సజీవంగా ఉన్నాయంటే శ్రీకృష్ణదేవరాయలు గొప్పతనమేనన్నారు. ఆనాటి కళలు నేటికీ కనిపిస్తున్నాయన్నారు. జైపూర్ నుంచి 15 కుటుంబాలను శ్రీకృష్ణదేవరాయలు కొండపల్లి తీసుకొచ్చారని నాటి నుంచి నేటి వరకు లాభ, నష్టాలు భరిస్తూ కళలను బతికిస్తున్న హస్తకళాకారులను అభినందించారు. శ్రీకృష్ణదేవరాయలు స్ఫూర్తితో నందమూరి తారక రామారావు కళాకారులను గౌరవించేవారన్నారు. నాడు 36 మంది కళాకారులకు ఇళ్లు ఇచ్చారన్నారు. కళాకారుల సంఖ్య పెరిగినందు వల్ల ఇళ్ల సమస్యను పరిగణనలోకి తీసుకుని పరిష్కరిస్తామన్నారు. హస్త కళాకారులను, చేనేత కార్మికులను ప్రజలు ఆదరించాలని కోరారు. కొండపల్లి ఖిల్లా మెట్ల మార్గాన్ని పునరుద్ధరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం సీనియర్ హస్తకళాకారుడి వైద్య ఖర్చులకు మంత్రి సవిత రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మంత్రిని కళాకారులు సత్కరించి కొండపల్లి బొమ్మను జ్ఞాపికగా అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును పలువురు ప్రముఖులతో కలసిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,జూలై 8 (వార్తాప్రభ):**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయుడు ని హైదరాబాద్ లోని వారి నివాసంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు,కమ్మవారి సేవ సంఘాల సమాఖ్య అధ్యక్షులు,సివిఆర్ ఛానల్ అధినేత చలసాని వెంకటేశ్వరరావు,కమ్మసంఘం ప్రతినిధులతో మర్యాదపూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియచేసిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నాల్గవ సారి ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన శుభసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగినది అని,అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనం కోసం వచ్చే భక్తులకు తెలంగాణ రాష్ట్ర ప్రజాప్రతినిధులు పంపే సిఫార్స్ లేఖలను పరిగణలోకి తీసుకొని ఆమోదించేలా చర్యలు తీసుకోవాలని,గత కొన్ని నెలలుగా తిరుపతి దర్శనాలు రద్దు చేయడం జరిగినది అని, తిరిగి పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని ఎమ్మెల్యే గాంధీ కోరడం జరిగినది. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి భక్తుల సౌకర్యార్థం త్వరలోనే పునరుద్ధరిస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో చపరాల శ్రీనివాస దాస్,అడుసుమిల్లి వెంకటేశ్వర రావు,పాతూరి వెంకట్ రావు,తాళ్లూరి చంద్రమౌళి,పొట్లూరి పాండు రంగారావు,నాగభూషణం, అనిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మరపురాని సంక్షేమ ప్రజా నేత దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి -కాంగ్రెస్ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఘన నివాళి



**శేరిలింగంపల్లి,జూలై 8 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గ కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ మరియు మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీలో గల వై.యస్.రాజశేఖర రెడ్డి విగ్రహానికి ఏ.ఐ.సి.సి ప్రధాన కార్యదర్శి జె.కుసుమ కుమార్,ఎంబిసి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జేరిపాటి జైపాల్,నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు మరియు ఇతర పార్టీ శ్రేణులతో కలిసి శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ వై.యస్.రాజశేఖర రెడ్డి ప్రజలందరికీ మేలు చేసేలా పరిపాలన సాగించారని,అందరికీ అన్ని పథకాలు అందాలనే దృఢ సంకల్పంతో ఆయన పాలన సాగిందని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతీ కార్పొరేట్ వైద్యం పేదలందరికీ అందించిన మహానుభావుడు అని,ఫీజు రీఇంబర్స్మెంట్,పావలా వడ్డీ రుణాలు,108 అంబులెన్సులు,ఇందిరమ్మ ఇల్లు,రైతు రుణ మాఫీ,జలయజ్ఞం,వ్యవసాయానికి ఉచిత కరెంటు వంటి పథకాలతో పేదవారికి ఎంతో సాయం అందించారని గుర్తుచేశారు..ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ని అధికారంలోకి తేవడానికి పాదయాత్ర ద్వారా ప్రజల వద్దకు స్వయంగా వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని వారికి అండగా నిలబడ్డారని గుర్తుచేసుకున్నారు..కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం ఆ మహానేత గుర్తుంటారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహిపాల్ యాదవ్,మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు సురేష్ నాయక్,వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు బాష్పక యాదగిరి,అల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు మరేళ్ల శ్రీనివాస,నాయకులు ఏకాంత్ గౌడ్,ఆనంద్,నగేష్ నాయక్,వెంకటేష్ యాదవ్,గోపాల్ నాయక్,వెంకన్న,పట్వారీ శశిధర,బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీబీసీఎన్ సీ ఆస్తులు అన్యాక్రాంతం కాలేదు -సీబీసీఎన్ సీ అధ్యక్షుడు డా.ఎం.రత్న కుమార్



**కాకినాడ : జూలై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**క్రైస్తవ మిషనరీ సంస్థ సీబీసీఎన్ సీ ఆస్తులు 2002 నుంచి ఇప్పటి వరకు ఎక్కడా ఒక సెంటు భూమి అన్యాక్రాంతం జరగలేదని, సోమవారం సీబీసీఎన్ సీ ఎదుట ఆందోళన చేసిన వ్యక్తులకు,సీబీసీఎన్ సీ సంస్థకు ఎటువంటి సంబంధం లేదని సంస్థ అధ్యక్షుడు,విద్యా సంస్థలు కరస్పాండెంట్ డా.ముత్తాబత్తుల రత్నకుమార్ అన్నారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, సీబీసీఎన్సీ సంస్థకు ఏవిధమైన సంబంధం లేని కొంత మంది వ్యక్తులు సీబీసీఎన్ సీ ప్రతిష్టను దెబ్బ తీయాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని,వారు చేపట్టిన ఆందోళనను రత్నకుమార్ ఖండించారు. అలాగే కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి సీబీసీఎన్ సీకి సహకరించారని ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేయడం హాస్యాస్పదం అన్నారు. ఇకనైనా వాస్తవాలు తెలుసుకుని వ్యవహరించాలని ఆందోళన కారులకు ముత్తాబత్తుల సూచించారు.

# దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలలో పాల్గొన్న.-మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ -మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్,



**జవహర్ నగర్,జూలై, 8:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి,75వ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న జవహర్ నగర్ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, ఈ సందర్భంగా ఆ మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఆ మహానాయకుడు పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి, పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని తెలిపారు. ఆ మహా నాయకుడు అమలు చేసిన సంక్షేమ పథకాలు ఆయనను పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిపిందని స్మరించుకున్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళ నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసన్ మునిస్వామి, రాధా అద్దంకి ట్రస్ట్ విద్య సేవలు అభినందనీయం

## – హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



**శేరిలింగంపల్లి,జూలై 8 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నానక్ రామ్ గుడా లో గల షెరటాన్ హెూటల్ లో శ్రీనివాసన్ మునిస్వామి అండ్ రాధా అద్దంకి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్య పట్ల ఆసక్తి ఉన్న నిరుపేద విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ లు అందజేయుడానికి వచ్చిన హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మర్యాద



పూర్వకంగా కలిసి పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్య పట్ల ఆసక్తి ఉన్న నిరుపేద విద్యార్థులకు ప్రోత్సహిస్తున్న శ్రీనివాసన్ మునిస్వామి అండ్ రాధా అద్దంకి ట్రస్ట్ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. వివిధ యూనివర్సిటీల్లో ఈ ట్రస్ట్ సహకారంతో చదువుతున్న 22 విద్యార్థులకు గవర్నర్ చేతుల మీదుగా లాప్టాప్ లను అందజేశారు. ఉన్నత చదువులు చదివి పేద విద్యార్థులను ఆదుకోవాలని దత్తాత్రేయ విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ శరత్ అద్దంకి,పటాన్ చెరు మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ,రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి,వసంత కుమార్ యాదవ్,అశోక్,మీన్ లాల్ సింగ్,నాగుల గౌడ్,మనోహర్, సీనియర్ నాయకులు ఆకుల లక్ష్మణ్,శ్రీధర్,జితేందర్,శివ సింగ్,సంతోష్ సింగ్ రంగస్వామి,చిన్న,తదితరులు పాల్గొన్నారు.

# దశలవారిగా, ప్రణాళికాబద్ధంగా డివిజన్ ను అభివృద్ధి పరుస్తున్నాం

## – కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి,జూలై 8 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ హుడా ట్రేడ్ సెంటర్ లో సీసీ రోడ్డు పనులను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ డివిజన్ లోని అన్ని కాలనీలలో,బస్తీల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందిస్తూ దశలవారిగా ప్రణాళిక బద్ధంగా డివిజన్ ను అభివృద్ధి చేస్తున్నామని ఇందులో భాగంగా హుడా ట్రేడ్ సెంటర్ లోని సీసీ రోడ్డు ను ప్రారంభించడం జరిగిందన్నారు. హుడా ట్రేడ్ సెంటర్ లోని రామాలయం అత్యంత ప్రాచుర్యం పొందిన దేవాలయం అని ప్రజలు పెద్ద ఎత్తున దేవాలయానికి వస్తూ ఉంటారని వారందరి సౌకర్యార్థం మరియు స్థానిక వాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నూతన సీసీ రోడ్డు ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అనంతరం తారనగర్ సాయిబాబా టెంపుల్ కల్వర్ట్ రోడ్డు లో నీరు నిల్వకుండ మరమ్మతులు చేసి సీసీ రోడ్డు పనులు ప్రారంభించనునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ ఏ.ఈ సునీల్, డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్,కృష్ణ రెడ్డి, పవన్,రవి యాదవ్,గోపాల్ యాదవ్, నారాయణ,లక్ష్మణ్,సీత రామయ్య,బాలాద్రి,శర్మ, మల్లేష్, నిశాంత్,శ్రీలక్ష్మి, ప్రతాప్ రెడ్డి,కె పి రావు సంబంధిత జిహెచ్ఎంసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అధికారులు, నాయకులతో కలిసి డివిజన్ లో కార్పొరేటర్ హమిద్ పటేల్ పర్యటన

**శేరిలింగంపల్లి,జూలై 8 (వార్తాప్రభ):**కొండాపూర్ డివిజన్ పరిధిలోని గచ్చిబౌలి గులషన్ నగర్ కాలనీ,వడ్డర బస్తీలలో కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక నాయకులతో కలసి పర్యటించారు. స్థానికంగా నెలకొన్న పలు సమస్యలు తెలుసుకొని,సంబంధిత జీహెచ్ఎంసీ,హెచ్ఎండబ్ల్యూఎస్,ఎలక్ట్రికల్ అధికారులతో మాట్లాడి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నూతనంగా వేసిన డ్రైనేజీ వేసిన తర్వాత మిగిలిన మట్టిని వెంటనే ఎత్తివెయ్యాలని అధికారులకు సూచించారు. కొన్ని చోట్ల వెలగకుండా ఉన్న స్ట్రీట్ లైట్లను వెంటనే మరమ్మత్తులు చెయ్యాలని సూచించారు. క్రిందకు వేలాడుతున్న ఎలక్ట్రికల్ కేబుల్ వైర్లను క్రమబద్ధికరించాలని అధికారులకు సూచించారు. రోడ్లు వేసినప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోని,ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులను చెయ్యాలని అధికారులకు సూచించారు. కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా అబ్దుల్ కరీం,గొలుసుల రాము, వాలి ఉద్దీన్,కమర్ ఉద్దీన్, రహమతుల్లా,భద్ర, రియాజ్ ఉద్దీన్,సయ్యద్ అయాజ్, ఇమ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

